www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

మంగళవారం 11 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక :74 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం దిశగా సాగుతున్నాం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే దిశగా సాగుతున్నామని కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) సనోజ్ కుమార్ ఝా తెలిపారు. గత 2 నెలల్లో కోల్ ఇండియా ఉత్పత్తి లక్ష్యాన్ని చేరని నేపథ్యంలో.. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ 59వ వ్యవస్థాపక దినోత్సవంలో సనోజ్ ఇలా పేర్కొనడం గమనార్హం. వర్షాల వల్లే గత 2 నెలల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరలేదని వివరించారు. విద్యుదుత్పత్తి యూనిట్ల నుంచి బొగ్గుకు గిరాకీ తగ్గిందన్నారు. పరిశ్రమల అవసరాలకు సరిపడా బొగ్గు సరఫరా చేయగలమని స్పష్టం చేశారు.



## భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

- సరిహద్దులకు కొన్నికిలోమీటర్ల దూరంలో ఉగ్రస్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు
- ఆపరేషన్ సిందూర్ తర్వాత వేగవంతమైన కార్యకలాపాలు
- సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచిన నిఘా వర్గాలు

# ప్రజా కవి అందెశ్రీ అస్తమయం



- రేబర్తిలో అలుముకున్న విషాద ఛాయలు
- 'జయ జయహే తెలంగాణ' గీత రచయిత అందెశ్రీ ఇకలేరు
- హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ'కు రాష్ట్ర గీతంగా గుర్తింపు
- తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ
- పాఠశాల విద్య లేకుండానే కవిగా గొప్ప పేరు సాధించిన వైనం
- 'మాయమైపోతున్నడమ్మా' పాటతో విస్తృత ప్రజాదరణ
- అందెశ్రీకి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు... సీఎం రేవంత్ ఆదేశాలు
- అందెశ్రీ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

మద్దూరు (ధూళిమిట్ట )

తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజా కవి, గాయ కుడు డాక్టర్ అందెశ్రీ గుండెపోటుతో సికింద్రాబాద్ గాంధీ దవాఖానాలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. అందెశ్రీ((64)) మృతితో ఆయన స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో విషాద ఛాయలు - మిగతా3లో



## కర్ణాటకలో సీఎం మార్పు?

- సిద్ధరామయ్యకు అపాయింట్‌మెంట్ ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం!
- కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై జోరుగా ప్రచారం
- కాంగ్రెస్ పెద్దలతో సమావేశమయ్యేందుకు సమయం కోరిన సిద్ధరామయ్య
- ఆ సమావేశం అవసరం లేదన్న కాంగ్రెస్ పార్టీ

### ముమ్మరంగా తమ్మిడికుంట

## పునరుద్ధరణ...

- పరిశీలించిన హైడ్రా కమిషనర్
- తమ్మిటికుంటను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్న హైడ్రా
- ఆక్రమణలతో పాటు పూడికను తొలగించిన హైడ్రా
- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని రంగనాథ్ సూచన



హైదరాబాద్

ఐటీ కారిడార్ మాదాపూర్‌లో మరో ఆకర్షణ ప్రజలకు అందుబాటులోకి రానుంది. మురుగు నీటిని, దుర్గంధాన్ని వదిలించుకుని సహజ సరస్సుగా తమ్మిడికుంట రూపుదిద్దుకుంటోంది. ముళ్ల పొదలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పేరుకుపోయిన పూడికను తొలగించి చెరువుకు సహజత్వాన్ని హైడ్రా అందిస్తోంది. చెరువులో ఆక్రమణలతో పాటు పూడికను - మిగతా3లో




# నేడే పోలింగ్

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సర్వం సిద్ధం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు ఓటింగ్
- 407 పోలింగ్ కేంద్రాల్లో 4 లక్షల మంది ఓటర్లు
- గెలుపే ధ్యేయంగా సర్వశక్తులూ ఒడ్డిన ప్రధాన పార్టీలు
- ప్రచారం ముగిశాక జోరుగా కొనసాగిన ప్రలోభాలు
- ఓటుకు వెయ్యి నుంచి రూ. 2,500 మధ్య పంపిణీ
- మహిళా ఓటర్లకు నగదుతోపాటు చీరలు అందజేత


హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ఉత్కంఠకు తెరలేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చివరి అంకానికి చేరుకుంది. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగనుంది. మొత్తం 407 పోలింగ్ స్టేషన్లలో 4 లక్షల మందికిపైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించడంతోపాటు డ్రోన్ల ద్వారా కూడా పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు తెలుసుకోనుంది. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాన్ని ప్రకటించనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో జరుగుతున్న ఈ ఉపఎన్నికలో గెలుపే ధ్యేయంగా ప్రధాన - మిగతా3లో

### తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టులో

# కోర్టుధిక్కార పిటిషన్





- ఎమ్మెల్యేల ఫిరాయింపులపై చర్యలు తీసుకోలేదని ఆరోపణ
- అత్యవసర విచారణ జరపాలని కోరిన బీఆర్ఎస్ న్యాయవాది
- విచారణకు మరింత గడువు కోరిన స్పీకర్ కార్యాలయం

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాలు మరోసారి సుప్రీంకోర్టుకు చేరాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసింది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున ఈ పిటిషన్ దాఖలైంది. మరోవైపు, ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు - మిగతా3లో



## ఢిల్లీలో భారీ పేలుడు

- ఢిల్లీ ఎర్రకోట వద్ద కారులో భారీ పేలుడు
- ఈ ఘటనలో 10 మంది మృతి, 24 మందికి గాయాలు
- చాందినీ చౌక్ మెట్రో స్టేషన్ వద్ద జరిగిన దుర్ఘటన
- పలు వాహనాలకు అంటుకున్న మంటలు
- ఎనిమిది కార్లు ధ్వంసం
- ఉగ్రవాద నిరోధక దళం, స్పెషల్ సెల్ దర్యాప్తు ప్రారంభం
- కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు

## కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ఓటర్లు బుద్ధి చెబుతారు



హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు - మిగతా3లో

# జమ్మికుంట పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.....








**సామాన్యుడి అస్త్రం కరీంనగర్:** పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు నిర్లక్ష్యంతో మరియు పాఠశాలలో వంటలు చేస్తున్న వారి నిర్లక్ష్యంతో ఫుడ్ పాయిజన్.. 27 మంది విద్యార్థులకు అస్వస్థత తక్షణమే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.. ప్రభుత్వ ఆసుపత్రిలో 17 మంది అడ్మిట్ ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులకు వాంతులు విరోచనాలు.. విద్యార్థులను పరామర్శించిన జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు , పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ మరియు మాజీ కౌన్సిలర్లు..విద్యార్థులను పరామర్శించి ఎంఈఓ గో బ్యాక్ అంటూ నినాదాలు చేసిన బీఆర్ఎస్ వి మరియు ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు.. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి ఐదు గంటలు కావస్తున్న పట్టించుకోని ఎంఈఓ డిఈఓ దీనితో ఆగ్రహించిన విద్యార్థి సంఘ నాయకులు.. విద్యార్థుల పరిస్థితి చూసి బాగోద్వేగానికి గురైన విద్యార్థుల తల్లిదండ్రులు ..ఫుడ్ పాయిజన్ కి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే వారిని సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్... ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఓవరాక్షన్ , మీడియాపై మరియు పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుడిపై ఘరం... సంఘటనకు సంబంధించి అంతుపంతులేని సమాధానాలు చెబుతు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరగా నాకు ఆ అవకాశం లేదు మా ఉన్నత అధికారులకు తెలియజేస్తున ఎంఈఓ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రక్షణ కరువు అంటూ ప్రభుత్వ ఆసుపత్రి ముందు పత్రికా సమావేశంలో బిజెపి నాయకుల కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మరియు బిజెపి నాయకులు తీవ్ర ఆగ్రహం...సంఘటనకు సంబంధించి అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు స్పందించి సంఘటనకు గల కారమైన వ్యక్తులను తక్షణమే చర్య తీసుకుంటామని స్పష్టత.. ఈ సంఘటనపై కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ జమ్మికుంట ఎమ్మార్వో జమ్మికుంట పట్టణ సీఐ వివిధ శాఖల అధికారులు సంఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు ..విద్యార్థులను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కరువు అంటూ విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతానని స్పష్టం చేసిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి... గురుకులంలో జరిగిన సంఘటన జరిగి నెల రోజులు తిరగకముందే మరో సంఘటన ఎదురవటం ఈ చేతగాని ప్రభుత్వ పనితీరు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. జమ్మికుంట పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ లో ఫుడ్ పాయిజన్ కారణంగా 27 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. వివరాలలోకి వెళ్తే కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో ఈరోజు 27 మంది మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా కిచిడి మరియు పచ్చిపులుసు కోడిగుడ్లు తినడం వల్ల ఫుడ్ పాయిజన్ కు గురయ్యారు . కోడిగుడ్లు దుర్వాసనతో మరియు అన్నంలో పురుగులు రాళ్లు ఉన్న ఆహారాన్ని విద్యార్థులకు పెట్టడం కారణంగా ఆహారాన్ని విద్యార్థులు సేవించడంతో విద్యార్థులకు విరోచనాలు వాంతులు కలిగి తీవ్రమైన కడుపు నొప్పితో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగిందని ఈ కారణంగానే విద్యార్థులకు విరోచనాలు వాంతులు కడుపునొప్పి సమస్య వచ్చిందని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు పై అధికారులకు ఉపాధ్యాయులకు ఎప్పుడు ఇలాంటి ఆహారమే పెడుతున్నారని ఆహారంలో పురుగులు వస్తున్నాయని ఆహారంలో రాళ్లు వస్తున్నాయని ఖరాబైన కోడిగుడ్లు పెడుతున్నారని ఉపాధ్యాయులకు తెలిపిన పట్టించుకోకుండా దురహంకారంతో విద్యార్థులపై బూతులు తిడుతున్నారని మీడియాకు విద్యార్థిని విద్యార్థులు తెలిపారు. దాదాపు 27 మంది విద్యార్థులలో 17 మంది ఆసుపత్రిలో అడ్మిట్ కావడం జరిగిందని ఈ పూర్తి బాధ్యత పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు వంట మనుషులు దీనికి కారణమని పాఠశాలకు సంబంధించిన ఒక ఉపాధ్యాయుడు చెప్పడం చర్చ అంశంగా మారింది. ఇంతకుముందే ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థులపై వివక్ష చూపడం కరెక్ట్ కాదు అని పలుసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన జమ్మికుంట ఎంఈఓ గారి దృష్టికి తీసుకెళ్లిన ఆ ఉపాధ్యాయుడిపై వంట చేస్తున్న వంట మనుషులు మీపై పోలీస్ స్టేషన్లో కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడినట్టు సమాచారం. వంట మనుషులు ఎలాంటి భయం లేకుండా ఇష్టానుసారంగా విద్యార్థులకు పెట్టవలసిన బియ్యాన్ని మరియు సరుకులను పప్పు ధాన్యాలను మాయం చేస్తున్నారని విద్యార్థులు చెప్పడంతో ఇంతవరకు వారిపై ఏ అధికారి స్పందించకపోవడం గమనార్హం. పలు ప్రజా సంఘ నాయకులు పలు పార్టీల నాయకులు నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు సంబంధించిన కారణాలను తెలుసుకొని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకొని వెంటనే వారిని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మరియు బిజెపి పార్టీ నాయకులు మీడియాకు తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి విద్యార్థులను పరామర్శించి సంఘటనకు సంబంధించిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ పూర్తి వైద్య సదుపాయాలు కల్పించి విద్యార్థులకు మెరుగైన వైద్యం కల్పిస్తామని ఈ సంఘటనకు సంబంధించి ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తక్షణమే వారిపై రేటు వేస్తామని మీడియాకు తెలిపారు. వంట మనుషులు విద్యార్థిని విద్యార్థులను మరికొంత ఆహారం పెట్టమని కోరగా నానా బూతులు తిడుతూ ఇంకెంత తింటావంటూ దురుసుగా ప్రవర్తిస్తూ విద్యార్థులకు అందవలసిన పోషక ఆహారాలను కాజేస్తున్నారని విద్యార్థులు తెలపడంతో ఇంతవరకు స్పందించని అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించిన టిఆర్ఎస్వి విద్యార్థి సంఘ నాయకులు సంఘటనకు సంబంధించి మధ్యాహ్నం ఒకటి గంటల 30 నిమిషాలకు జరగా మూడు గంటల 30 నిమిషాల వరకు ఒక్క అధికారి కూడా విద్యార్థులను సందర్శించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది దీనిలో భాగంగా తక్షణమే పలు శాఖల అధికారులు స్పందించి జిల్లా కలెక్టర్ గారు స్పందించి వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ తిరుపతి జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ మరియు ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా కవి అందెశ్రీ అస్తమయం

మొదటిపేజీ తరువాయి

అలుముకున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రేబర్తి గ్రామానికి చెందిన అందే బొడ్డయ్య, ఎల్లమ్మ దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు, ఒక కూతురు, వీరిలో ఒకరు అందె ఎల్లయ్య( అందెశ్రీ) చిన్ననాటి నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. తన తండ్రి బుడ్డయ్య గ్రామానికి చెందిన జక్కిరెడ్డి మల్లారెడ్డికి పశువుల కాపరిగా జీతం ఉంచాడు.

అందెశ్రీ కలం నుంచి జాలువారిన 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. తన పాటలు, రచనలతో ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ఆయన గీతాలు ప్రజల్లో స్ఫూర్తిని రగిలించాయి.

ఎటువంటి పాఠశాల విద్య అభ్యసించకుండా, కేవలం తన ప్రతిభతోనే గొప్ప కవిగా అందెశ్రీ పేరు తెచ్చుకున్నారు. ఆయన రాసిన 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' అనే గీతం తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ పాట ఆయనకు విస్తృతమైన కీర్తిని తెచ్చిపెట్టింది. అందెశ్రీ మృతి పట్ల పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణం తెలుగు సాహిత్య లోకానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.

**కూలీ నుంచి గేయ రచయి వరకు..**

అక్కడ నుండి అదే గ్రామానికి చెందిన ఎండీ మునీర్ వద్ద కూడా అందెశ్రీ పశువుల కాపరిగా జీతం ఉన్నాడు. జీతం చేస్తూనే మేస్త్రి పని నేర్చుకొని నిజామాబాద్ జిల్లాకు వలస కూలిగా వెళ్లి అక్కడ పనిచేశాడు. 1980 సంవత్సరంలో తిరిగి రేబర్తి గ్రామానికి వచ్చి అక్కడనుండి చేర్యాల ప్రాంతానికి మేస్త్రి పని చేశాడు. నాడు వరంగల్ జిల్లా(%ఝొతీఖఅస్త్రఖశ్రీ%) అదనపు కలెక్టర్ చేర్యాలలో పాటలు, సాహిత్య పోటీలు నిర్వహించడంతో ఆ పోటీలలో మొట్టమొదటగా పాల్గొని మొదటి బహుమతి పొందాడు. 1987లో రేబర్తి సొసైటీ డైరెక్టర్‌గా గెలుపొందాడు. చేర్యాల మండలం బండపల్లి గ్రామానికి చెందిన మల్లవ్వ తో వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం.

**సమాజాన్ని మేలుకొల్పేలా**

ముగ్గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నాడు. అప్పటి నుండి పాటలు రాస్తూ హైదరాబాద్‌కు కుటుంబంతో తరలి వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. కాగా, శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ ఇతను పాడుతుండగా విని ఇతడిని చేరదీసాడు. నాటి నుంచి నేటి వరకు ఆయన కలం నుంచి సమాజాన్ని మేలుకొల్పే ఎన్నో గేయాలు వెలువడ్డాయి. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ పాటలు ఉద్యమాన్ని ఉద్రూలూగించాయి. సినీ నటుడు నారాయణ మూర్తి ద్వారా వచ్చిన విప్లవాత్మక సినిమాల విజయం వెనుక ఈ పాటలున్నాయి. తెలంగాణ, ప్రకృతి లాంటి అంశాలపై గేయరచన చేసారు. అందెశ్రీ మృతితో రేబర్తిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఊరితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని స్థానికులు కంటతడి పెట్టుకున్నారు.

**అందెశ్రీకి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు...**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ (64) ఆయన మృతిపట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావును ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో అందెశ్రీ ఇవాళ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రికి తీసుకువచ్చే లోపే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అందెశ్రీ ఆకస్మిక మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో జరిపించాలని సీఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు.

పూడ్చలేని లోటు... అందెశ్రీ అస్తమయంపై మోదీ ట్వీట్

తెలంగాణ రాష్ట్ర ఐకానిక్ గీతం "జయ జయ హే తెలంగాణ" రచయిత, ప్రఖ్యాత కవి అందె శ్రీ ఆకస్మిక మరణంపై ప్రధానమంత్ర నరేంద్ర మోదీ సంతాపం వెలిబుచ్చారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు. "అందెశ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు ,అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి,ప్రజల సాంఘిక హృదయస్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి.' అంటూ ట్వీట్ చేశారు.

కాగా సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని నివాసంలో అనారోగ్యానికి గురైన అందెశ్రీని కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. తెలంగాణకు ఇది విచారకరమైన రోజు అంటూ పలువురు సాహిత్య, సంగీత అభిమానులు సంతాపం తెలిపారు. శక్తివంతమైన మాటల ద్వారా తెలంగాణకు ఆత్మీయ స్వరాన్ని అందించిన కవి అందెశ్రీ మరణం పట్లపై పలువురురాజకీయ ప్రముఖులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన రచనలు తరతరాలుగా స్ఫూర్తినిస్తాయంటూ అందెశ్రీ కుటుంబానికి, అభిమానులకు హృదయపూర్వక సంతాపం తెలిపారు.

## బాల కార్మిక చట్టాన్ని తుంగలో తొక్కుతున్న పరిశ్రమ యజమానులు






**సామాన్యుడి అస్త్రం, గుమ్మడిదల:** పాఠశాలకు వెళ్లి చదవాల్సిన బాల్యం వయసులో పరిశ్రమకు వెళ్లి కూలి పని చేస్తున్నారు. కాంట్రాక్టర్లు వారి స్వలాభం కోసము మొన్నటి వరకు పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్న మైనర్ బాలికలతో పరిశ్రమలో పనిచేయిస్తున్న వైనం గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లి వార్డు కెమి ప్యాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కనిపిస్తుంది..బాలల హక్కుల చట్టం 18 సంవత్సరాలు నిండని వారిని ఎటువంటి పరిశ్రమలో కూలీలుగా పనిచేయరాదని చెప్పినప్పటికీ విద్యను అభ్యసించే వయసులో పరిశ్రమ యజమానులు,కాంట్రాక్టర్లు వారి స్వలాభాల కోసం మైనర్ బాలికలతో పని చేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే మైనర్ బాలికలతో ఎటువంటి పనులు చేయించడం లేదని వారి విద్యాభ్యాసాన్ని కొనసాగించడానికి మేము కారణమా అన్నట్టుగా పరిశ్రమ యజమానులు సమాధానం ఇస్తున్నారు. ఇప్పటికైనా బాల కార్మిక వ్యవస్థను నిరోధించడానికి చైల్డ్ లేబర్ అధికారులు బాల కార్మికులను గుర్తించి అట్టి పని చేపిస్తున్న యజమానులపై కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మైత్రి నగర్ ఫేజ్3 పార్క్ అభివృద్ధి కావాలి

: మిద్దెల మల్లారెడ్డి




**సామాన్యుడి అస్త్రం, హఫీజ్‌పేట్ :** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ ఫేజ్3లో ఉన్న పార్క్ అభివృద్ధి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకుడు మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే ు ఇటీవల రెయిన్ వాటర్ స్ట్రామ్ డ్రెయిన్ నిర్మాణ పనులు చేపట్టిన అధికారులు, డ్రెయిన్ తవ్వకంలో వచ్చిన మట్టిని పార్క్ ప్రాంగణంలోనే వదిలేశారని ఆయన పేర్కొన్నారు. డ్రెయిన్ కూడా ఓపెన్‌గా ఉంచడంతో పార్క్ దుర్వినియోగానికి గురవుతోందన్నారు.

పట్టణ ప్రాంతాల్లో ప్రతి గజం భూమి విలువ లక్షల్లో ఉంటుందని, అలాంటి విలువైన భూమిని ప్రజల ఆరోగ్యం, విశ్రాంతి కోసం పార్క్‌గా కేటాయించినా, ఇప్పుడు చెత్త, మోరీలతో నిండిపోతోందని మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వాకింగ్ చేయడానికి, పిల్లలు ఆడుకోవడానికి ఏ సౌకర్యమూ లేకపోవడంతో స్థానికులు నిరాశ చెందుతున్నారని చెప్పారు. పార్క్‌ను పరిశీలించి తగిన చర్యలు తీసుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని సర్కిల్21 డిప్యూటీ కమిషనర్ గారిని ఆయన విజ్ఞప్తి చేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ, "పార్క్ ప్రజల ఆస్తి ు దానిని రక్షించడం, అభివృద్ధి చేయడం అధికారుల బాధ్యత. మైత్రి నగర్ ఫేజ్3 పార్క్‌ను ప్రజలకు అంకితం చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలి" అని కోరారు.

## ముమ్మరంగా తమ్మిడికుంట పునరుద్ధరణ...

-మొదటిపేజీ తరువాయి

తొలగించి విస్తీర్ణం పెంచడంతో ఇప్పుడు ఆ పరిసరాలు ఎంతో విశాలంగా మారాయి. ఈ అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. చెరువు చుట్టూ పటిష్టమైన బండ్ నిర్మాణంతో పాటు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్ల నిర్మాణ పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. ఐటీ కారిడార్లో ఉన్న ఈ చెరువును ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని హైడ్రా కమిషనర్ అధికారులను ఆదేశించారు. శిల్పారామం వద్ద వరద నీరు నిలవకుండా ఇన్‌లెట్లను అభివృద్ధి చేయాలని సూచించారు. 14 ఎకరాల చెరువును 29 ఎకరాలకు విస్తరించడం జరిగిందని, అదే విస్తీర్ణంలో నీరు నిలిచేలా చెరువు అభివృద్ధి చేయాలని సూచించారు.

**సందర్శకులు సేదతీరేలా**

దేశం నలుమూలల నుంచి వచ్చిన ఐటీ నిపుణులు వచ్చే ప్రాంతం కావడంతో పాటు అత్యధిక జనసాంద్రత ఉన్న ప్రాంతం కూడా ఇదేనని, ఇలాంటి చోట ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని హైడ్రా కమిషనర్ సూచించారు. తమ్మిడికుంటలో స్వచ్ఛమైన నీరు ఎంత ముఖ్యమో ఆ పరిసరాలు కూడా అంతే పరిశుభ్రమైన వాతావరణంలో ఉండటానికి చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు చుట్టూ దాదాపు 2 కిలోమీటర్ల మేర ఉన్న బండ్‌పై ప్రాణవాయువు అందించడంతో పాటు చల్లటి నీడనిచ్చే చెట్లు పెంచాలన్నారు. చెరువు ప్రధాన ప్రవేశమార్గంలో పార్కులను అభివృద్ధి చేయాలని సూచించారు. అన్ని వయస్సుల వారూ తమ్మిడికుంట పరిసరాలకు వచ్చి సేద తీరే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. పిల్లలకు ఆటవిడుపుగా క్రీడా స్థలాలను తీర్చిదిద్దాలని రంగనాథ్ సూచించారు. వృద్ధులు కూర్చునేందుకు వీలుగా చుట్టూ సిమెంట్, రాతి కుర్చీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఓపెన్ జిమ్‌లు, కొద్దిమంది కూర్చొని ప్రశాంతంగా మాట్లాడుకోడానికి వీలుగా గుమ్మటాలు ఏర్పాటు చేయాలన్నారు.

## కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ఓటర్లు బుద్ధి చెబుతారు

-మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు.

# మైసమ్మ గుళ్ల  కూల్చివేత ఐపీసీ సెక్షన్ల కింద నేరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

మద్దెల దినేష్

- రామగుండం సిపి డిజిపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఫిర్యాదు
- గుడిలను కూల్చిన అధికారులకు ప్రమోషన్ సా?
- ఐక్యమత్యానికి ప్రతీక ఖని పారిశ్రామిక ప్రాంతం

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని :** గుడులను కూలిస్తే భారతీయ దండా స్మృతి  (ఐ.పి.సి) క్రింద కఠిన చట్టాలు, శిక్షలు, వాటిని మునిసిపల్ అధికారులు అనుభవిస్తారా లేక వారికి ఆదేశాలు ఇచ్చినవారు భరిస్తారా సామాన్య ప్రజలు తప్పులు చేస్తే మాత్రం అప్పటికప్పుడు ఎఫ్ఐఆర్ లు, కేస్ లు, జైళ్లకు పంపడం హిందువుల మనోభావాలను కించ పర్చిన మునిసిపల్ అధికారుల పై  కమీషనర్ పై కఠిన చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో గోదావరిఖనిలో కార్తీక పౌర్ణమి రోజున అర్ధరాత్రి దాటాక సుమారు 46 మైసమ్మ గుళ్లను కూల్చివేసిన సంఘటనపై హిందూ సమాజం అంత బగ్గు మందని ఈ ఘటనకు బాధ్యులైన రామగుండం నగర పాలక కమిషనర్ పై కఠిన చర్యలు తీసుకొవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం రోజున మద్దెల దినేష్ రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం గుళ్ల కూల్చివేతకు కారణమైన మున్సిపల్ అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామని  తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అఫ్ జనరల్ పోలీస్ (డిజిపి)  ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లకు కూడా ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దొంగలు లాగా అర్ధరాత్రి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను అవమాన పరుస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. హిందూ దేవాలయాలపై దాడి అంటే కేవలం ఒక మతంపై దాడి కాదు..అది నమ్మకం, సంస్కృతిపై, సొంత చరిత్రపై దాడి చేయడమేనని ఇలాంటి దాష్టిక చర్యలు చేసే వారిని చరిత్ర కూడా క్షమించబోతున్నారు.  దారి మైసమ్మ దేవాలయాల ధ్వంసం వంటి ఘోరాలు కు మతం కాని మానవత్వం కానీ రెండూ వ్యతిరేకం అన్నారు. ఐకమత్యానికి చిరునామా గోదావరిఖని ప్రాంతం, శాంతి, పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం మన అందరి పునాదులు కావాలి తప్ప, మత కలహాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని  క్షమించ కూడదని చైతన్యం కల్గిన ప్రాంతం పోరాటాల పురటి గడ్డ ఈ ప్రాంతం విప్లవానికి సంకేతం అని ఆయన పేర్కొన్నారు.  ఇలాంటి ప్రాంతాలలో అధికారులె అసాంఘిక శక్తులుగా మారి ప్రజల మనోభావాలను దెబ్బతిస్తూ ప్రశాంతంగా ఉన్న పారిశ్రామిక ప్రాంతాన్ని మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొన్ని శక్తులు పన్నాగం పన్నుతే స్థానికులు సహించబోరని ఆయన హెచ్చరించారు.  అదేవిదంగా భారతీయ దండా స్మృతి క్రింద పలు చట్టాలలో 295,295-426,427,153,1988 యాక్ట్ సెక్షన్ -4, ల ప్రకారం గుడులను ఉద్దేశపూర్వకంగా, అపవిత్రంగా చేయడం మరియు నాశనం చేయడం, కట్టిన గుడులను కూల్చడం వంటి చర్యలకు పాల్పడిన భారత దేశంలో గుళ్ళను కూల్చడం చాల తీవ్రమైన నేరమని, ఇది మతపరమైన భావాలను గాయపర్చడంతో పాటు, పైన



వున్న కేసులను ఎదురుకోవాల్సి వస్తుందని మరియు కొన్ని సంవత్సరాలు జైలు శిక్షలు అనుభవించాల్సి ఉంటుందని సామాన్య ప్రజలకే కాదు శిక్షలు తప్పు చేసిన అధికారులకు , నాయకులు కూడ అనుభవించాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.  కనుక ఇట్టి సంఘటన పై సమగ్ర దర్యాప్తు జరిపి, దీని వెనుక ఉన్న ముఖ్య ప్రజాప్రతినిధులు ఎవరైనా,  అధికారులైన, స్థానిక నాయకులైన  హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన వ్యక్తులు మరియు యంత్రాలతో సహా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# గుర్తింపు సంఘం యాజమాన్యం కు  జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో ఒప్పంద వివరాలు వెల్లడించిన ఏఐటీయుసి నాయకులు

- కార్మికులపై ఒత్తిడి లేకుండా పాత విధానంలో 150 మస్టర్ల సర్క్యులర్ ను కొనసాగిస్తారు
- స్వంత ఇంటి పథకం అమలు కోసం విధివిధానాలు రూపొందించి పరిష్కరిస్తారు

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని :**  సింగరేణి లో కార్మికుల కు సొంత ఇంటి పథకం అమలు కోసం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీ లో యూనియన్ సభ్యులను తీసుకుని విధివిధానాలను ఖరారు చేసి సమస్య పరిష్కారం చేస్తామని యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో జరిగిన సి అండ్ ఎండి స్థాయి 39 వ పీరియాడికల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం లో గుర్తింపు సంఘం తో జరిగిన చర్చల వివరాలను వారు వెల్లడించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా గత కొద్ది రోజుల క్రితం యాజమాన్యం జారీ చేసిన 150 మస్టర్ల ఆబ్సెటిజం సర్క్యులర్ పై  ఎలాంటి ఒత్తిడి  కార్మికులపై లేకుండా పాత విధానాన్నే కొనసాగించడానికి యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. అదేవిధంగా హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయి నందున  త్వరలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తారని,అలాగే గోదావరిఖనిలో క్యాతలాబ్(గుండె జబ్బుల) హాస్పిటల్ కూడా వచ్చేనెలలోపు ప్రారంభిస్తామని యాజమాన్యం తెలిపిందని  వారు పేర్కొన్నారు. సింగరేణి లో బదిలీ వర్కర్లు గా అపాయింట్మెంట్ అవుతున్న ఉద్యోగులందరికీ ఇకనుంచి జనరల్ అసిస్టెంట్ ట్రేని గా నియమించబడతారని వారన్నారు. పెర్క్స (అలవెన్స్ లపై) పై పడే ఇన్కమ్ టాక్స్ ను యాజమాన్యమే భరించాలనే విషయాన్ని  ప్రభుత్వ అనుమతి తీసుకుని పరిష్కరించుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు. మెడికల్ బోర్డును యధాతథంగా కొనసాగించుటకు నిర్ణయం తీసుకున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో జే ఎం ఓ 62, ఫోర్ మెన్ (మెకానికల్) 12, ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) 41, సూపర్వైజర్ (సివిల్) 1, ఆఫీస్ సూపరిండెంట్ 4, స్టాఫ్ నర్స్ 86, జూనియర్ అకౌంటెంట్ 1 లకు ఏ-వన్ గ్రేడ్ వారికే కాకుండా ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన పై వారందరికీ రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఈ-వన్ గ్రేడ్ ఇచ్చుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు. సింగరేణి లో వివిధ డెసిగ్నేషన్స్ మార్పు విషయమై మార్చి లోపల కోల్ ఇండియా కమిటీ రిపోర్ట్ ప్రకారముగా మార్చుటకు నిర్ణయం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా సింగరేణి లో మారుపేర్ల విషయమై ఒక్కొక్క కేసును  విడివిడిగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని వారు పేర్కొన్నారు. సింగరేణి లో పర్సనల్ అసిస్టెంట్లు గా పనిచేస్తున్న ఉద్యోగులకు తొమ్మిది మందికి రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఈ-వన్  గ్రేడ్ ఇచ్చుటకు అంగీకరించారని వారు తెలిపారు. అన్ని గనులలో కార్మికులకు కప్బోర్డ్ లు



మరియు లాకర్స్ ఏర్పాటు చేయుటకు  త్వరలోనే సర్క్యులర్ జారీ చేస్తారని వారు తెలిపారు. సింగరేణి లో వెయ్యి రూపాయల లోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ ఐన 2016 రూపాయలను ఇప్పించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం  సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు సంఘం అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు ,డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, ఇతర డైరెక్టర్లు  వెంకటేశ్వర్లు , సూర్యనారాయణ, తిరుమల్  రావు సంబంధిత జనరల్ మేనేజర్లు, గుర్తింపు సంఘం ఏఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లు కే సారయ్య , కే వీరభద్రయ్య, వై వి రావు, ముస్కే సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు అక్బర్ అలీ, వంగ వెంకట్ లు పాల్గొన్నారు.

# పత్రిక పాత్రికేయుడు రాసిన కథనంపై బెదిరింపులకు పాల్పడుతున్న విద్యుత్ శాఖ అధికారులు....

**సామాన్యుడు అస్త్రం కరీంనగర్ జిల్లా :** గత పది రోజుల ముందు జమ్మికుంట పట్టణంలో విద్యుత్ శాఖ లో పనిచేస్తున్న ముగ్గురు జూనియర్ లైన్మెన్లు జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డులో విధుల సమయంలో హాజరు వేసుకొని ఆ సమయాన్ని వృథా చేస్తూ జల్సాలకు పాల్పడుతూ మద్యం సేవిస్తున్న క్రమంలో సామాన్యుడి అస్త్రం దినపత్రిక పాత్రికేయుడు మరియు శెనార్తి మీడియా దినపత్రిక పాత్రికేయుడు వార్తను ప్రచురింపజేశారు. వార్త కథనం ప్రచురింప చేసినప్పటికీ ఒక్క అధికారి కూడా స్పందించకుండా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వార్త పాత్రికేయులపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ మిమ్ములను చంపేస్తామని మీ అంతు చూస్తామని పలువురి నాయకులు అండదండలతో ఒక గ్రామ నాయకుడి అండదండతో పూర్తి బలంతో పూర్తి సహకారంతో ఏడి మరియు డి ఈ లకు కంప్లైంట్ ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనాభం ఇలాంటి నిజరూపమైన కథనాలు ప్రచురింప చేయడం పత్రిక పాత్రికేయుల తప్పు అని పలువురు జమ్మికుంట పట్టణవాసులు చర్చించుకుంటున్నారు దీనిలో భాగంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ పరమేష్ గంగాధర్ పత్రిక పాత్రికేయునికి కాల్ చేసి నీపై ఎస్సీ ఎస్టీల్లా మంటూ దురుసుగా ప్రవర్తిస్తూ బూతు మాటలు తిడుతూ నిన్ను చంపేస్తామని నీ అంతు చూస్తామని ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తూ వెంబడిస్తూ తనపై నానారకాలమైన దుష్ప్రచారాన్ని చేస్తున్నారని డబ్బులు అడుగుతున్నాడని దుష్ప్రచారాన్ని చేస్తున్నారని పత్రిక పాత్రికేయుడు ఈరోజు మీడియా ముఖంగా చెప్పడం జరిగింది. మేము ఎస్సీ ఎస్టీల మంటూ మా సంఘాల వారము మరియు మా యూనియన్ వారము కరీంనగర్ జిల్లా హెడ్ కోటర్స్ లో మీపై ప్రెస్ మీట్ పెడతామని మీ అంతు చూస్తామని మీరు మమ్మల్ని ఏం చేయలేరు మేము ఎస్సీలమని దురుసు మాటలు మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ నానా రకాలుగా చిత్రహింసల గురి చేస్తున్నారని నిజ వార్తలను ప్రచురింపడం నేను చేసిన తప్పు అని పత్రికేయుడు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్నాడు. శాఖకు సంబంధించి ఏడి కి డీఈ కి వార్త కథనాలు పెట్టినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉండడం చర్చనీయాంశంగా మారింది పట్టణంలో పలు ప్రజా సంఘ నాయకులు సీఎండీ ఆఫీసులో వీరిపై కంప్లైంట్ ఇస్తామని ఇలాంటి వారి వల్ల నిత్యం ఇబ్బంది పడుతున్నామని ఈ ముగ్గురు గతంలో మీటర్లు ఫీడ్ చేస్తూ 1000 రూపాయలు రెండు వేల రూపాయలు లంచం తీసుకున్నారని వారి యొక్క ఫోన్ పే గూగుల్ పే హిస్టరీ మా దగ్గర ఉందని వీరిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సామాన్య శాస్త్రం దినపత్రిక పాత్రికేయులు శెనర్తి మీడియా పాత్రికేయులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు..

- **గత పది రోజుల ముందు విధుల్లో మద్యం సేవిస్తూ మీడియాకు పట్టుబడ్డ విద్యుత్ శాఖ అధికారుల పై వార్తను రాయడం నేరమా..**
- **వార్త కథనం ప్రచురింపబడినప్పటి నుండి పత్రిక విలేకరులను భయభ్రాంతులకు గురిచేస్తూ వెంబడిస్తూ నిన్ను చంపేస్తామని బెదిరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు పరమేష్ , గంగాధర్ , రాజబాబు...**
- **భయభ్రాంతుల్లో పత్రిక పాత్రికేయుడు ఏడికి కాల్ చేసి సమస్యపై వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని చెప్పినప్పటికీ వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.**
- **ఇవన్నీ విషయాలు విద్యుత్ శాఖ పై అధికారులకు తెలిసిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిని సంరక్షిస్తూ వారికి బలాన్ని చేకూరుస్తూ ఇష్టానుసారంగా వ్యవహరించడం వెనుక ఎవరి బలముందో..**
- **నిజమేనా కథనాలను వ్రాస్తున్న పత్రిక విలేకరులకు రక్షణ కరువు ..**
- **ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయనున్న పాత్రికేయుడు.**
- **మేము ఎస్సీ ఎస్టీలం అంటూ నీపై కరీంనగర్ జిల్లా లో ప్రెస్ మీట్ పెడతామని బెదిరిస్తున్న జూనియర్ లైన్మెన్ పరమేష్ ,గంగాధర్..**
- **దీనికి పూర్తి సహకారం అందిస్తున్న కొందరు నాయకులు వారి అండదండలతో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని ప్రభుత్వ నిధులను జీతభత్యాలుగా తీసుకుంటూ ఎదేచ్ఛగా జల్సాలకు పాల్పడుతున్న విద్యుత్ శాఖ అధికారులు..**
- **జిల్లా పాత్రికేయుడుగా పనిచేస్తున్న పాత్రికేయుని అంతు చూస్తానని తన సంగతి చెప్తానని ఒక నాయకుడు చెప్పడం చర్చనీయాంశంగా మారింది...**

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అంది ంచండి

: మంత్రి పొన్నం ప్రభాకర్



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ఈ ఘటనపై మంత్రి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో పాటు ఉన్నతాధికారులను అడిగి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ  "విద్యార్థుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనది. వారికి సమయానుకూలంగా మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలి," అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని మంత్రి స్పష్టం చేశారు. "నాసిరకమైన ఆహారం అందించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడమే మా లక్ష్యం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశిని కోటి, అధికారులతో కలిసి విద్యార్థుల పరిస్థితిని పరిశీలించారు. మంత్రి సంబంధిత శాఖలకు అవసరమైన సూచనలు జారీ చేశారు

## బి కే ఎంక్లవే నూతన కమిటీ - కార్పొరేటర్ ఉప్పలపాటి తో మాటామంతి



**అస్త్రం, మియాపూర్:**  కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిదిలోని బీకే ఎన్క్లేవ్  కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్   శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన కాలనీ అభివృద్ధికి కార్యవర్గ  సభ్యులు వారధిగా నిలవాలని, కాలనీలో నెలకొన్న ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడానికి ఎల్లవేళలా మీకు అందుబాటులో  ఉంటానని అన్నారు.ఈ  కార్యక్రమంలో బీకే ఎన్క్లేవ్   కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షురాలు, పద్మ, కార్యవర్గ సభ్యులు ధనుంజయ్, మోహన్ రెడ్డి, వాహిని, ప్రభు సింగ్,సదానందం లక్ష్మణ్,నాగేశ్వరావు, రాయల్ రెడ్డి, తదితరులు

## స్వార్నా జువెల్స్'ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...

పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**అస్త్రం, శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధురనగర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వార్నా జువెల్స్'ను సోమవారం రెవెన్యూ,గృహ నిర్మాణ  సమాచార శాఖ మంత్రి  పొంగులేటి శ్రీనివాసరెడ్డి  పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు  ఆరెకపూడి గాంధీ  కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిలు  ముఖ్య అతిథిలుగా  పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి, యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన వ్యాపార రంగంలో అడుగుపెట్టిన  దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి వ్యాపారం అందరి మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు . హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న వాణిజ్య అవకాశాలతో పాటు యువ పారిశ్రామికవేత్తలు కొత్త రంగాల్లో ముందుకు వస్తుండటం శుభపరిణామం అని పేర్కొన్నారు.స్వార్నా జువెల్స్ వంటి ఆధునిక ఆభరణాల షోరూమ్‌లు మహిళల ఆకర్షణకు,ఉపాధి అవకాశాల పెంపుకూ దోహదపడతాయి" అన్నారు. యజమానులు నాణ్యత, విశ్వసనీయత, వినియోగదారుల సంతృప్తిని ప్రాధాన్యంగా తీసుకొని వ్యాపారం నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలకు కారుకులైన వారిపై క్రిమినల్ కేసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు డిమాండ్.






ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఐటీడీ ముట్టడి.

చర్యలు తీసుకోకుంటే రెండు వారాల్లో మరోసారి ముట్టడిస్తాము

**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం.**....... కుంజ శ్రీను. సోమవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మాతా శిశు మరణాలు అరికట్టాలని, కోటం బాపన మృతికి కారుకులైన రంపచోడవరం ఏరియా ఆసుపత్రి వైద్యులపై క్రిమినల్ చర్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరం ఐటీడీఏ ను ముట్టడించడం జరిగింది. అనంతరం ప్రాజెక్టు అధికారి వారూ ఆదివారం సంక్షేమ పరిషత్ మరియు కోటం బాపనమ్మ కుటుంబ సభ్యుల తోటి చర్చించడం జరిగింది. ఆదివాసి సంక్షేమ పరిషత్ వినతి పత్రాన్ని మరియు కుటుంబ సభ్యులు వ్యక్తిగతంగా ఇచ్చిన స్టేట్మెంట్ ను స్వీకరించి మూడు రోజుల్లో నివేదిక తెప్పించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను తెలియజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రంపచోడవరం డివిజన్లో ఆదివాసి ప్రాణాలు అంటే డాక్టర్లకు గాని అధికారులకు గాని స్థానిక ఎమ్మెల్యే గాని లెక్కలేకుండా పోతుందని. ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంతో వరుస మరణాలు సంభవిస్తున్న కనీసం చలించక పోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రాజెక్ట్ అధికారి వారు తెలిపిన విధంగా చర్యలు తీసుకోకపోతే మరో రెండు వారాల్లో భారీ ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి ఆదివాసీల ప్రాణాలు పట్ల చిత్తశుద్ధి లేదని, మాత శిశు మరణాలు వరుసగా సంభవిస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే కనీసం ఆసుపత్రులు సందర్శించి ఎందుకు వరుస మరణాలు సంభవిస్తున్నాయో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై సరైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. కోటం బాపునమ్మ మరియు ఆమె పుట్టిన శిశువు మరణించడానికి 100% రంపచోడవరం ఏరియా ఆసుపత్రి సిబ్బంది మరియు డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని వారిపై క్రిమినల్ కేసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ఆయన హెచ్చరించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని వచ్చిన పేషెంట్లతో గానీ గర్భిణీ స్త్రీలతో గానీ సఖ్యంగా మెలగకుండా దురుసుగా ప్రవర్తించడం పరిపాటిగా మారిపోయిందని అన్నారు. 1 అక్టోబర్ 19వ తేదీ నాడు డ్యూటీలో ఉన్న సిబ్బంది డాక్టర్లు అందరిపై కేసులు నమోదు చేయాలని మరియు2 గైనకాలజీ డాక్టర్లతో పాటు అన్ని రకాల విభాగాలకు చెందిన డాక్టర్ని సంపూర్ణంగా నియమించాలని, 3డ్యూటీ కి చుట్టం చూపుగా వచ్చి వెళ్తున్న వైద్యులపై వేటు వేయాలని, 4,24 అవర్స్ డ్యూటీ సక్రమంగా చేసే విధంగా చర్యలు చేపట్టాలని 5, మాతా శిశు మరణాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికంగా ఉన్నతాధికారులు వారానికి రెండుసార్లు అయినా ఆసుపత్రిని పర్యవేక్షణ ఇస్తూ ఉండాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిఓ అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఇకపై మాత శిశు మరణాలు శాతం జీరో కి తీసుకురావాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాటం చేస్తుందని, ఈ ఉద్యమంలో ప్రజలంతా భాగ్యస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోటం బాపనమ్మ కుటుంబ సభ్యులు, కోటం రాజన్న దొర, పోడియం అరుణకుమారి, కోసు దేవి శ్రీదేవి, లలిత కుమారి ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి డి ప్రదీప్ కుమార్ దొర, ఉపాధ్యక్షులు బోరగ ఎర్రమ్మ, కంగాల , అబ్బాయి దొర, పీత ప్రసాద్, చూడు ఏడుకొండల రావు దొర, కారు అరుణ్ కుమారి, కలముల ప్రసాద్ దొర, ప్రజా సంఘాల నాయకులు ఐవి రమణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మైనార్టీల పట్ల చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేరు పాషా



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** మైనారిటీలు అంటే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ లేనిదే ముస్లిం లు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం విడ్డురంగా ఉందని రేవంత్ రెడ్డి మైనార్టీల పట్ల చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని ముస్లింలకు క్షమాపణ చెప్పాలని బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేరు పాషా మరియు పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా డిమాండ్ చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ క్యాంపు కార్యాలయంలో బీఆరెస్ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు జుబేరు పాషా మీడియా సమావేశం నిర్వహిచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మైనారిటీల పాత్ర కీలకమైందని కొనియాడారు. గత బీఆరెస్ హయాంలో హోమ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రిగా చేసి మైనారిటీలను గౌరవించ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లింలకు ఒరిగిందేమి లేదని, గొప్పలు తప్ప ఎలాంటి పథకాలను మైనారిటీల కోసం అందించలేదన్నారు ఎంతో మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఎలాంటి అనుభవం లేని అజారుదిన్ ను మంత్రిగా చేసిందని, కేవలం జూబ్లీహిల్స్ బై ఫోల్ లో మైనారిటీల మెప్పు కోసం ఆ పార్టీ యత్నిస్తుందని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ బై పోల్లో బీ ఆరెస్,మాగంటి సునీతా గెలుపు ఖాయం అని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాజా విరాసద్ అలీ, సయ్యద్ యూసఫ్ ఉద్దీన్, మాజీ కోఆప్షన్లు ఇక్బాల్, పర్వేజ్ ఉమర్, గులాం, మాజీ ఎంపిటిసి రియాజ్,అహ్మద్, వాజిద్, జమీల్, అల్తాఫ్, బాబా, షేర్ అలీ, పాషా, నవాజ్, జహంగీర్ తదితరులున్నారు అక్రమ్,

# ఆరికాయలపాడు గ్రామంలో డిజిటల్ బ్యాంకింగ్, బీమా అవగాహన కార్యక్రమం




**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూరు మండలంలోని ఆరికాయలపాడు గ్రామపంచాయతీలో ఐకెపి ఆధ్వర్యంలో వి.ఓ సభ్యులకు సిఆర్పీలు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లతో కలిసి డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యత, డిజిటల్ లావాదేవీల సురక్షితత, బీమా పథకాల ప్రయోజనాలపై వివరించారు. ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజనలో 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు సంవత్సరానికి ఇరువై రూపాయలు చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణించినప్పుడు నామినీకి రెండు లక్షల రూపాయల బీమా అందుతుందని తెలిపారు. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలో 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గల వారు నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు చెల్లిస్తే అనారోగ్య కారణంగా మరణించిన సందర్భంలో కూడా నామినీకి రెండు లక్షల రూపాయల బీమా లభిస్తుందని వివరించారు.సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, తెలియని లింకులు లేదా ఓటీపీలు పంచుకోవద్దని సూచించారు. ఏదైనా మోసం జరిగితే 1930 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. అదేవిధంగా కెవైసీ, రీకెవైసీ ప్రాముఖ్యత మరియు ఏటీఎం కార్డు ద్వారా లభించే ప్రమాద బీమా సదుపాయం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి సిసి బాలకృష్ణ, సిఎఫ్ఎల్ కౌన్సిలర్ నాగేశ్వరరావు, డిజిటల్ సిఆర్పీలు వనిత, రజిని, గ్రామ దీపిక విజయలక్ష్మి, మహిళా గ్రూపు సభ్యులు హరిత, సీత, జమున, రేణుక, కోటేశ్వరమ్మ, చెన్నమ్మ, నర్సమ్మ, పావని, నాగమణి, భారతమ్మ, వెంకట్రామ, సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకవి అందెశ్రీ గారి మరణం తెలంగాణ కు తీరని లోటు.

విజయ్ కుమార్



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్** ప్రజాకవి ఐన అందెశ్రీ గారి ఆకస్మిక మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ అన్నారు ఈరోజు హౌదరాబాద్ లోని లాలపేట లో అందెశ్రీ గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళ్లు ఆరోయించారు. జయ జయ హే తెలంగాణ జాననీ జయ కేతనం, మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు, కొమ్మ చెక్కితే బొమ్మరా, కొలిచి మొక్కితే అమ్మరా, పల్లెనీకు వందనాలమ్మ లాంటి అనేక పాటలతో కూడిన వెలకట్టలేని సాహిత్యాన్ని ఈ సమాజానికి అందించి వెళ్ళడు అందెశ్రీ. కానీ అయన భౌతికంగా మన నుంచి దూరం ఐన సాహిత్యం రరూపంలో మనతోనే ఉంటాడు అని అన్నారు.

## పేదింటి ఆడపిల్ల పెళ్లికి మంచి మనస్సుతో ఆర్థిక చేసిన మాజి రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ :

ఉప్పల వెంకటేశ్



**సామాన్యుడి అస్త్రం తలకొండపల్లి :** చేయి చేయి కలుపుదాం..నిరుపేద అమ్మాయి పెళ్లికి సాయం అందిద్దాం అంటూ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చేర్మెన్ ఉప్పల వెంకటేష్ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం మంచి హృదయంతో చేసారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి యశోద – శ్రీనివాసుల దంపతుల కుమార్తె హారిక వివాహానికి 25000 రూపాయలు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేర్మెన్ ఉప్పల వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరేష్ మాజీ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి, బుచ్చిబాబు, హారిక అమ్మా నాన్నకు చెక్కును అందజేశారు.

## శ్రీ సీతారాముల కళ్యాణంలో డిసిపి, ఎమ్మెల్యే.



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జీడికల్లో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల దేవాలయం అయ్యగారు జనగామ జిల్లా డిసిపి రాజమహేంద్ర నాయక్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గార్లను శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. తదుపరి కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి శ్రీ సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకున్నారు. ఇట్టి సీతారాముల కళ్యాణం లో బిఆర్ఎస్ సీనియర్ నియర్ నాయకులు పంతులు ప్రభాకర్ రావు, నాగేంద్ర చారి, చుంచు శ్రీకాంత్, చారి, గుడి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు

## జనగామ అమ్మ క్యాంటీన్




**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ భగత్ సింగ్ చౌక్ వద్ద అమ్మ ఫౌండేషన్ ఆఫీస్ వద్ద జనగామ అమ్మ క్యాంటీన్ ఉన్న సమర్పణ కార్యక్రమానికి తుంగ మహన్వి, నిషిత్ నాయక్, రిత్విక్ తాము దాచపెట్టుకున్న కిడ్డీ ఫండ్ డబ్బును జనగామ అమ్మ ఫౌండేషన్కు అందించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆశయంలో భారతదేశంలో ఆకలి చావు లేకుండా నియంత్రణ లక్ష్యంగా నిత్య అన్నదానం జనగామ అమ్మ క్యాంటీన్ నిర్వహణకు ఈరోజు పిల్లలు తాము దాచుకున్న డబ్బును జనగామ అమ్మ క్యాంటీన్ నిర్వహణకు అందించడం చాలా శుభపరిణామని ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా పుట్టిన రోజు పెళ్లి రోజు అయినా నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు అన్న సమర్పణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఇప్పుడున్న యువత ప్రజలు మీ మీ గ్రామ స్థాయిలో మండల స్థాయిలో నియోజకవర్గస్థాయిలో నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాలకు అన్నదానం వస్త్ర దానం విద్యాదానం అందించి మనవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు

# లోక కవి డా.అందెశ్రీ మరణం సాహితి లోకానికి తీరని లోటు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** లోక కవి డా.అందెశ్రీ మరణం సాహితి లోకానికి తీరని లోటని పలువురు అన్నారు కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా ఆద్వర్యంలో లోకకవి డా.అందెశ్రీకి అకాల మరణానికి చింతిస్తూ సోమవారం జనగామ చౌరస్తాలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరుగని పోరాటం చేశారని, కలాన్ని గళాన్ని విప్పి వలస పాలకుల వెన్నులో ఒనుకు పుట్టించారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించిన గొప్ప కవి అందెశ్రీ అన్నారు.భౌతికంగా అందెశ్రీ మన మద్య లేకున్న ఆయన చూపిన బాటలో ముందు పయనించాలని అన్నారు.కవి హృదయం సాహిత్య వేదిక, పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జి.వై.గిరి పౌండేషన్,జి.కృష్ణ, తెలంగాణ సాహితి సాంబరాజు యాదగిరి, శ్రీశ్రీ కళావేదిక, లగిశెట్టి ప్రభాకర్, అభినందన కల్చరల్ సొసైటీ,అయిలా సోమనర్సింహచారి, వర్కింగ్ కమిటీ పొట్టబత్తిని భాస్కర్,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, డాక్టర్ వేముల



సదానందం, తెలంగాణ గౌడ రచయితల సంఘం, గడ్డం మనోజ్ కుమార్, జనగామ రచయితల సంఘం, నక్క సురేష్, గూటం రమేష్, చాపల మహేందర్, విశ్వంభర సాహితి సంస్థ రేణుకుంట్ల మురళీ,గొలుసుల నర్సయ్య, మామిండ్ల అంజయ్య, శ్రీనివాస్, నరేంద్రచారి, పొట్టబత్తిని శైలజ, లతా శాడ రవి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో సిఎంపిఎఫ్ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారుల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 అవగాహన కార్యక్రమం నిర్వహణ

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్లలో "డిజిటల్ సాధికారత" పెంపు కోసం నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా, తేదీ: 10.11.2025 నాడు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, మణుగూరు ఏరియా పరిధిలోని ఏరియా కమ్యూనిటీ హాల్, పి.వి.కాలనీ నందు, సింగరేణి మరియు బొగ్గు గనుల భవిష్యనిధి సంస్థలు సంయుక్తంగా సిఎంపిఎఫ్ పెన్షన్ పొందువారికి మరియు సిపిఆర్ఎంఎస్ కార్డులు గల మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణుగూరు ఏరియా ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్) ఎస్.రమేష్, సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్ కుసుంభ, ఎం.కనకమ్మ పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా గల పెన్షనర్లు ప్రతి నవంబర్ నెలలో సమర్పించాల్సిన లైఫ్ సర్టిఫికేట్ ను ఇకపై బ్యాంకులకు వెళ్లకుండా తమ ఇంటి వద్ద నుండే మొబైల్ ద్వారా సమర్పించుకునే సౌకర్యం కల్పించబడిందని" పేర్కొన్నారు. ఈ క్రమంలో లో లభ్యమయ్యే ' " మరియు " మొబైల్ యాప్ల ద్వారా సులభంగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించవచ్చని వివరించారు. పెన్షన్ పెన్షనర్ల సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా జరగనున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ ప్రచారం కార్యక్రమం 4.0 లో భాగంగా, సింగరేణి సంస్థ తో కలిసి అన్ని ఏరియాలలో ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా వీడియో ద్వారా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే విధానాన్ని




ప్రదర్శించగా, సింగరేణి మరియు సిఎంపిఎఫ్ అధికారులు, ఉద్యోగులు పాల్గొని, మాజీ ఉద్యోగులకు మొబైల్ ద్వారా స్వయంగా సర్టిఫికేట్ సమర్పించడంలో సహాయం చేశారు. మణుగూరు ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు మరియు సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమ లైఫ్ సర్టిఫికేట్ లను విజయవంతంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం.కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి.చిరంజీవి, సెక్షన్ అధికారులు బి.ఎల్.వెంకటేశ్వర్లు, బి. సీతారాం, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, అన్ని గనుల సంక్షేమ విభాగ అధికారులు వంశీ కృష్ణ, చంద్రకిరణ్, సాయి శ్వేత, మౌనిక, అన్నీ గనుల సంక్షేమ విభాగ క్లర్కులు, మాజీ సింగరేణి ఉద్యోగులు, సిఎంపిఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి పట్ల సంతాపం వ్యక్తపరచిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచింది. తెలంగాణ సాహితీ శిఖరం నేల కూలిందంటూ సంతాపం వ్యక్తం చేసి మౌనం పాటించిన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో మణుగూరు సింగరేణి జీఎం దుర్గం రామచందర్, ఎస్ఓ టు జీఎం బీ. శ్రీనివాసచారి, సింగరేణి అధికారులు, మండల అధ్యక్షుడు



పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, కరకగూడెం మండల అధ్యక్షుడు ఇగ్బాల్ హుస్సేన్, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్,14 టైర్ టిప్పర్ యూనియన్ ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షుడు రహీం భాషా, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ అమ్మ క్యాంటీన్ మొదటిరోజు ప్రారంభోత్సవం డొనేట్ చేసిన వైట్ అండ్ వైట్ యజమాని గజ్జి మధు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మ క్యాంటీన్ మొదటిరోజు అన్నదాన సమర్పణ దాత వైట్ అండ్ వైట్ యజమాని గజ్జి మధు ఆహారం తరలించేందుకు వాహనాన్ని ఈరోజు అన్నసమర్పణ నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో తన వంతు సహకారం అందిస్తూ స్నేహితులను కూడా అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తమ వంతు వస్తు రూపేనా మరియు ఆర్థిక సహకారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు జనగామ అమ్మ ఫౌండేషన్ టీం తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి తుంగ సతీష్ బింగి నరసింహులు వైష్ణవి విశ్వ తదితరులు పాల్గొన్నారు

## భక్తుల నుంచి హోమ్‌గార్డ్ పాషాకు ప్రశంసలు

**సామాన్యుడి అస్త్రం జనగామ:** మతసామరస్యానికి నిలువుటద్దంగా నిలిచిన జీడికల్ శ్రీ సీతారాముల కళ్యాణంలో భక్తులు హోమ్‌గార్డ్ పాషా సేవలను ప్రశంసించారు. లింగాల గణపురం పోలీస్ స్టేషన్లో హోమ్‌గార్డుగా విధులు నిర్వహిస్తున్న పాషా, కళ్యాణోత్సవం సందర్భంగా సీనియర్ హోమ్‌గార్డుగా బందోబస్తు బాధ్యతలు నిర్వర్తించారు.సీతారాముల కల్యాణానికి వచ్చిన భక్తులకు సాయం చేస్తూ, వృద్ధులను స్వయంగా దర్శనానికి తీసుకువెళ్లి సహకరించడం ద్వారా ఆయన మతసామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. ఆయన సేవా మనసును భక్తులు అభినందించడంతో ఆలయ ప్రాంగణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.



## అందెశ్రీ ఘనంగానివాళులు అర్పించినా ఆదిత్య గాయత్రి స్కూల్ హెచ్ఎం



**సామాన్యుడి అస్త్రం వైరా :** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచయిత అందెశ్రీ అశ్వస్థతకు గురై హైదరాబాద్ లో సోమవారం మరణించారు. అందెశ్రీ కు నివాళులర్పిస్తూ మండల పరిధిలోని తిమ్మరావుపేట ఓం ఆదిత్య గాయత్రి పాఠశాలలో అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఘనంగానివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ అందెశ్రీ ఎటువంటి విద్యాభ్యాసం లేని వ్యక్తి జానపద గాయకులుగా, సినీ గాయకులుగా ప్రసిద్ధి గాంచి అందరికి ఆదర్శంగా నిలిచారని,తను రాసిన తెలంగాణ గీతం మన రాష్ట్రానికి అంకితం చేసి అతను భౌతికంగా దూరం అయిన తను మాత్రం ఎల్లప్పుడూ అందరి మనస్సులో చిరస్మరనీయులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సామాన్యుడు అస్త్రం వైరా :** మండల పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేస్వి పాటిల్ ఆకస్మికంగా సందర్శించారు పదవ తరగతి పిల్లలతో ఇంగ్లీషులో మాట్లాడిన కలెక్టర్ పిల్లలు చాలా యాక్టివ్ గా ఉన్నారని తెలిపారు తర్వాత వంటగది మరియు స్టోరేజ్ రూములను పరిశీలించారు పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భోజనం బాగుందని వంటగది మరియు స్టోరేజ్ రూములు శుభ్రంగా ఉన్నాయని వంట గదిలో చిన్న చిన్న రిపేర్ అవసరం ఉన్నాయని పాఠశాల వారు తెలిపారు వాటిని త్వరలోనే రిపేర్ చేస్తామని తెలిపారు పిల్లలకు ప్లే గ్రౌండ్ మంచిగా ఉందని కాకపోతే ఆటలకు సంబంధించిన ఆట వస్తువులు మరియు పరికరాలు లేవని తెలిసింది వాటిని ఏర్పాటు చేస్తాం ఈ పాఠశాలను గ్రామపంచాయతీ మరియు రెవెన్యూ మజ్జిగ పరిశీలన చేస్తున్నారని తెలిపారు ఈ పాఠశాలలో పిల్లలను చేర్పించినందుకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు మీ పిల్లలకు డిగ్రీ పూర్తయిన తర్వాతనే పెళ్లి ఆలోచన చేయాలని అమ్మాయిలు చదువు కుటుంబాలకు మంచిదని అన్నారు.



# కంపెనీ మనుగడ కోసం పని సంస్కృతి మెరుగుపరచడంలో సహకరించండి

39వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్

సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం అందిస్తాం

సింగరేణిని విశ్వవ్యాప్తం చేస్తున్న సీఎండీకి ప్రత్యేక ధన్యవాదాలు

గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**సామాన్యుడి అస్త్రం మణుగూరు** :రాష్ట్ర ప్రభుత్వ దిశా నిర్దేశంలో అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతున్న సింగరేణికి సుస్థిర భవిష్యత్ అందించడానికి ప్రతీ ఉద్యోగి భాగస్వామి కావాలని, ముఖ్యంగా పని సంస్కృతిని మెరుగు పరుస్తూ ప్రతీ ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన షిఫ్ట్ లో 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం పనిచేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు కార్మిక సంఘం సహకారం అందించాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు రంగంలో పోటీని తట్టుకునేందుకు బొగ్గు ధరలను తగ్గించామని, ఈ నేపథ్యంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అనివార్యమని, అప్పుడే సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగించడానికి, ఉపాధి కల్పనకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా నియోగించాలన్నారు. విధులకు గైర్హాజరు అవుతున్న కార్మికులు విధులకు హాజరయ్యేలా అవగాహన కల్పించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. రక్షణ, నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించేలా విస్తరణ ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. బొగ్గు రంగానికే పరిమితమైన సంస్థను 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేసేలా తీర్చిదిద్దేందుకు వీలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ, అలాగే విశ్వవ్యాప్తంగా కీలక ఖనిజ అన్వేషణ, మైనింగ్కు సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ కంపెనీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణిలో ఉన్న 40 వేల మంది ఉద్యోగులు, సంస్థపై ఆధారపడిన 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్ దృష్ట్యా కొత్త బొగ్గు గనులను వేలంలో దక్కించుకోవడానికి కృషి చేస్తున్నామని, తద్వారా సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్ ఉంటుందన్నారు.

**300 కోట్ల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం**

సింగరేణి ఉద్యోగులకు దేశంలోనే ఏ కంపెనీలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఉద్యోగులకు విశాలమైన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లకు పైగా వెచ్చించి గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి గోదావరిఖనిలో వచ్చే రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఉద్యోగుల పిల్లలకు జాతీయ స్థాయి విద్యా బోధనను అందించేందుకు ఇప్పటికే రామగుండం-2 ఏరియాలో సీబీఎస్ఈ స్కూల్ను ప్రారంభించామని, ఇతర ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం తమ బాధ్యత అని, కానీ కంపెనీ మనుగడ విషయంలో పని సంస్కృతిని మెరుగుపరిచే బాధ్యతను పంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణిని అంతర్జాతీయ కంపెనీగా తీర్చిదిద్దడానికి సీఎండీ ఎన్.బలరామ్ తీసుకుంటున్న చొరవను ప్రత్యేకంగా అభినందించారు. సింగరేణిని కాపాడటానికి తమ యూనియన్ తరపున ఎన్నో త్యాగాలు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కొత్తగూడెంలో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. విశ్రాంత కార్మికులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. కొత్తగూడెం భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని అక్కడ సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ పవర్ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి




పుట్టినిల్లు అయిన ఇల్లందు భవిష్యత్ కోసం కొత్త ప్రాజెక్టును త్వరగా ప్రారంభించాల్సిందిగా కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికుల కోసం ఈఎస్ఐ సేవలు అందించేందుకు యాజమాన్యం తీసుకున్న చొరవను అభినందించారు. అలాగే కొత్తగూడెం బస్టాండ్ ఆధునీకీకరణ కోసం సామాజిక బాధ్యత నిధులను కేటాయించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యలపై నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యలపై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు.

కార్యక్రమానికి డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగత ఉపన్యాసం చేశారు. డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఎం.తిరుమల రావు (ఈ అండ్ ఎం) , జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, ఇతర జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియాల నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ చైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక చైర్మన్ గా కంటే ప్రజల మనిషిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.

# పీఎం జన్మన్ ఇండ్ల బకాయిలు వెంటనే చెల్లించాలి ఆదివాసి గిరిజన సంఘం ఆగ్రహ ర్యాలీ



హుకుంపేటలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై గిరిజనుల ఆందోళన పెంచిన లక్ష రూపాయలు ఎక్కడ?

**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు** : హుకుంపేట మండల కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పీఎం జన్మన్ ఇండ్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శన జరిగింది. సంఘం కార్యాలయం నుంచి స్థానిక తహసీల్దారు కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో "ఇండ్లు పూర్తి బిల్లులు బకాయి, ప్రభుత్వం హామీ ఇవ్వాలి" అంటూ గిరిజనులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బకాయిల చెల్లింపులో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యంపై మండిపడుతూ, ప్రభుత్వమే పెంచిన లక్ష రూపాయల అదనపు నిధులు ఎక్కడ పోయాయో వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. తహసీల్దారు అందుబాటులో లేకపోవడంతో, ఇంచార్జ్ అధికారి కృష్ణకుమారికి మెమొరాండం సమర్పించారు. "ఇండ్లు కట్టుకున్నాం బిల్లులు మాత్రం చెల్లించలేదు" గిరిజనుల ఆవేదన సంఘ అధ్యక్షులు తాపుల కృష్ణరావు, కార్యదర్శి పాంగి సోమన్న మాట్లాడుతూ "ఇళ్ల నిర్మాణం పూర్తయినా బిల్లులు విడుదల చేయకపోవడం దారుణం. పాత ఇల్లు కూల్చి కొత్త ఇల్లు కోసం ఎదురుచూస్తున్న గిరిజనులు చిన్న చిన్న గుడిసెల్లో తాత్కాలికంగా జీవిస్తున్నారు. తాజాగా వచ్చిన మేథా తుఫాన్తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజల సమస్యలపై కనీసమైన శ్రద్ధ చూపడం లేదని, ఉపాధి హామీ పథకం కింద రావలసిన డబ్బు కూడా ఒక్క రూపాయి ఇవ్వలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం వాగ్దానాలు నెరవేర్చాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు" పూర్తయిన ఇండ్లకు బిల్లులు చెల్లించకపోవడం అన్యాయమని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన లక్ష రూపాయల నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని గిరిజన నాయకులు కోరారు. అలాగే అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి కొత్త గృహాలు మంజూరు చేసి, నిర్మాణ అనుమతులు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు. "ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం," అని గిరిజన నాయకులు హెచ్చరించారు. ఈ ర్యాలీలో గిరిజన సంఘం నాయకులు కృష్ణరావు, సోమన్న, పాలకొండ పడాల్, పార్టీ మండల కార్యదర్శి వి. లక్ష్మణరావు, మరియు హుకుంపేట, గూడ, సిరిమల, పాపలపాడు వంటి గ్రామాల పీఎం జన్మన్ లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ తీవ్ర ఆవేదన

– హుకుంపేటలో హైడ్రో పవర్ వ్యతిరేక ఉద్యమం ఉధృతి

పవర్ ప్రాజెక్ట్ పేరుతో వనరుల దోపిడీ పోరాట కమిటీ ఆవేదన

జీఓ నంబర్లు 2, 13, 51 రద్దు చేయాలంటూ మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయాలని డిమాండ్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి** : హుకుంపేట మండలంలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్ట్పై ఆందోళన మరింత ముదురుతోంది. ప్రభుత్వ అనుమతులను వ్యతిరేకిస్తూ, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట మండల కమిటీ ఈ రోజు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ముందు మెమోరాండం సమర్పించింది. పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ, "ప్రభుత్వం ఆదివాసుల అనుమతి లేకుండా, వారి హక్కులను, చట్టబద్ధమైన రక్షణలను పక్కనబెట్టి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు జారీ చేసింది. జీఓ నంబర్లు 2, 13, 51 పూర్తిగా 1/70 చట్టం, పేసా చట్టం, 1996 అటవీ హక్కుల చట్టాలకు విరుద్ధంగా ఉన్నాయి. ఇవి వెంటనే రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము" అని స్పష్టం



చేశారు. పోరాట కమిటీ కో-కన్వీనర్లు టి.కృష్ణరావు, బి.కృష్ణంరాజు మాట్లాడుతూ, "ప్రభుత్వం కేంద్రం నుంచి రాష్ట్రం వరకు ఆదివాసుల భావాలను పక్కనబెట్టి, వనరుల దోపిడీకి పాల్పడుతోంది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో గిరిజన ప్రాంతాలను నిర్వాసితులుగా మార్చే ప్రయత్నం సాగుతోంది" అన్నారు. ఆదివాసుల అభీష్టానికి విరుద్ధంగా ప్రాజెక్ట్ అమలు చేస్తే, తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే ప్రభావిత గ్రామాల్లో నిరసనలు, ర్యాలీలు, ఆందోళనలు జరుగుతున్నాయని గుర్తుచేశారు. "ఈ రోజు జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వం జారీ చేసిన జీఓ లను రద్దు చేయాలని, పవర్ ప్రాజెక్ట్కు వ్యతిరేకంగా అధికారిక తీర్మానం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము" అని పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు టి.కృష్ణరావు, పి.సోమన్న, వి.లక్ష్మణరావు, టి.అప్పలకొండ, పడల్ వంశీ, పోరాట కమిటీ సభ్యులు ఎస్.పరశురాం, ఎం.రామకృష్ణ, కె.బాలరాజు, టి.కొండలరావు, పి.అరుణ్కుమార్, ఎం.శోభన్, మజ్జి తదితరులు పాల్గొన్నారు. అనేక గ్రామాల ఆదివాసులు సంఘీభావం వ్యక్తం చేశారు.

## అయ్యో దేవుడా ,నకిలీ మిర్చి విత్తనాలతో రైతుకు ఘోర అపార నష్టం

6 లక్షలు నష్టం,నమ్మించి మోసం చేశారంటూ రైతు కన్నీటి ఆవేదన.





**సామాన్యుడు అస్త్రం వైరా** : మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ గంగారం తండా గ్రామంలో మాలోత్ రమేష్ అనే రైతు ఈ సంవత్సరం ఐదు ఎకరాలు మిర్చి సాగు చేశాడు. దానికిగాను విత్తనాలు మండలంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులలో విత్తనాలను కొనుగోలు చేశాడు. ఆ విత్తనాల పేర్లు 2277,అక్షయ 23 ,20 ప్యాకెట్లు,అమరావతి 20,గౌతమి 5,20 ప్యాకెట్లు, గంగోత్రి 20,కావ్య 20 దాదాపు మొత్తం 100 ప్యాకెట్లు , దానికి గాను వేయం మొత్తం 1,00,000 రూపాయలు సుమారుగా అయిందన్నారు.విత్తనాలు వేసినప్పటి నుంచి నారు పావంతుగా కూడా మొలకలు రాలేదన్నారు . వెంటనే డీలర్లను అడిగితే స్థలం మంచిది కాదని, సరిగ్గా సారు చేయలేదని అన్నారని, అన్నారు.తర్వాత తోట ఏసిన తర్వాత ఐదు ఎకరాలకు వేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ఎదుగుదల లేదని, ఈ గురు కూడా లేదని, కాయలు కూడా రావట్లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు జూలై నెల నుంచి నవంబర్ వరకు ఐదు లక్షల పాటు పెట్టుబడి పెట్టినానని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్లను సంప్రదిస్తే ఎలాంటి స్పందన ఇవ్వట్లేదని, ఆ తీరని నష్టం, ఎవరికీ చెప్పుకోలేని బాధ అని కన్నీటితో రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా డీలర్లతో మాట్లాడి రైతుకు తగిన న్యాయం చేయాలని రైతు కుటుంబం కోరారు. ఇలా నమ్మించి మోసం చేశారని, చివరికి అడిగితే సమాధానం కూడా చెప్పే పరిస్థితి లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు కోరారు. సుమారుగా ఘోర అపార నష్టంతో కూరుకుపైన ఆ రైతుకు సమన్వయ న్యాయం చేయాలని కోరారు. ఈరోజు ట్రాక్టర్ తో 5 ఎకరాలు తోట మొత్తం దున్ని వేస్తున్నారని కన్నీటితో ఆ రైతు తెలిపారు.తక్షణమే అగ్రికల్చర్ శాఖ అధికారులు స్పందించి ఆ రైతుకు తగు న్యాయం జరిగేలా కృషి చేయాలని రైతు కుటుంబం కోరారు.

## అరకు చలి ఉత్సవాలకు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్



**సామాన్యుడి అస్త్రం అల్లూరి** : సంవత్సరానికి గాను అరకు చలి ఉత్సవాలను జనవరి 3 మరియు 4 తేదీలలో ఉండవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గత సంవత్సరం ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ సంవత్సరం కూడా చలి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా అధికారులతో ఉత్సవాల కార్యాచరణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు కీలక కార్యకలాపాలను అప్పగించారు. మొదటి రోజు ఉత్సవాలు మారథాన్ రన్ తో ప్రారంభమవుతాయి. అనంతరం స్టాల్స్ ప్రారంభోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, జూనియర్, సీనియర్ చిత్రలేఖన పోటీలు జరుగుతాయని, అలాగే రెండవ రోజు సైక్లింగ్, లేజర్ షో, ఫైర్ షో మరియు వివిధ గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించే కార్నివాల్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. దీంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. దేశ నలుమూలల నుంచి కళాకారులను ఆహ్వానించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ఐటీడీఏల నుంచి స్టాల్స్ ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సైక్లింగ్ కోసం గ్రామీణ రహదారిని కలుపుతూ, పర్యాటక గమ్యస్థానాలు ఉండేలా, ఎలాంటి ప్రమాదాలు లేకుండా జాతీయ రహదారిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు పర్యాటకులకు, ప్రజలకు వీలుగా ఫుడ్ స్టాల్స్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, జిల్లా రెవెన్యూ అధికారి కే పద్మలత, జిల్లా పర్యాటకశాఖ అధికారి కే దాసు, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పరిమళ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## చొప్పెల్ల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ


తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన చొప్పెల్ల గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.

చెప్పెల్ల గ్రామం:









**సామాన్యుడి అస్త్రం కోనసీమ** : ఆలమూరు మండలం లో ఈ రోజు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు వైయస్సార్సీపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆదేశాలు మేరకు ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో రక్షబండ కార్యక్రమం కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, తోరాటి రాంబాబు మరియు ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు,నామాల శ్రీనివాస్ మాజీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు,నియోజవర్గ బూత్ కన్వీనర్ సల్ల సుబ్బయ్య, గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు , వైయస్సార్ వైసీపీ పెనికేరు పార్టీ ప్రెసిడెంట్ గుత్తుల జయరాజ్, మండల ఉపాధ్యక్షులు జుత్తుగా శ్రీనివాస్, గుత్తుల శ్రీనివాస్, పెంటపాటి వెంకన్న తోరాటి గోవింద్,కుమార్ రాజా సామకూరి శ్రీను,నవతా ప్రసాద్,గుంటూరు గోవింద్,ద్వారంపూడి దొరబాబు మోతుకూరు మాజీ సొసైటీ చైర్మన్ గ్రామ కమిటీ అధ్యక్షులు తోట కొండయ్య, తోరాటి గోవిందు, సత్యనారాయణ జయ రాజు నాయుడు ప్రసాద్ కాలి శ్రీనూ, తాడి శ్రీనివాసరెడ్డి భీమ శంకరం ఉండమట్ల శ్రీను నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అరకు ఎంపీ గుమ్మ తనుజరాణి ప్రాయత్నం 18 లక్షల రూపాయలతో వీధి దీపాల పంపిణీ ముంచంగిపుట్టు మండలంలో ఎంపీ నిధులతో వీధి దీపాల పంపిణీ ప్రజల్లో ఆనందం

**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు :** అరకు నియోజకవర్గంలోని ముంచంగిపుట్టు మండలంలో ఎంపీ నిధులతో మంజూరైన వీధి దీపాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే రేగం, మత్స్యలింగం పాల్గొన్నారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనుజరాణి ఎంపీ నియోజకవర్గ అభివృద్ధి నిధుల ద్వారా మండల పరిధిలోని పంచాయతీలకు సుమారు 18 లక్షల రూపాయల విలువైన వీధి దీపాలు కేటాయించగా, వాటి పంపిణీని ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎంపీ గుమ్మ తనుజరాణి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎంపీ నిధులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ముంచంగిపుట్టు మండల ప్రజల తరపున ఎంపీ గుమ్మ తనుజరాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వీధి దీపాల మంజూరుతో గ్రామాలు వెలుగులతో మెరుస్తాయి" అన్నారు. కార్యక్రమంలో వైసీపీ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి



పద్మారావు, అరకు నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు, మండలం ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, ఎంపీటీసీలు మజ్జి సుబ్బలక్ష్మి, కోడా నబ్బో, కిముడు రాములమ్మ, గణపతి, కొండమ్మ, పార్వతమ్మ, సూపర్ ఎంపీటీసీ సభ్యుడు సాదూరం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, సర్పంచులు వంతాల గంగాధరం, నీలకంతం, పోర్తిమ్మ, ముక్తమ్మ, బంగారమ్మ, వైసీపీ నాయకులు అర్జున్, జయదేవ్, సన్యాసిరావు, ముక్కి రాంప్రసాద్, కూడా పాపారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యం పై కృషి చేసిన ఆంధ్ర భాషోద్ధారకుడు సి.పి. బ్రౌన్

మన మాతృభాష తెలుగును మరవద్దు

జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా :** తెలుగు భాషా పరిశోధన మరియు గ్రంథ పరిష్కరణకు సుస్థిరమైన మార్గం వేసిన మహనీయుడు, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోని అందరూ మన మాతృభాష తెలుగును మరవద్దని మరియు తెలుగులో సంతకం అందరూ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 227వ జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ ఎల్ లక్ష్మీ ప్రసాద్ తో కలసి సి.పి. బ్రౌన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలనగావించి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించారు. నేడు. 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించిన బ్రౌన్, ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారిగా పనిచేస్తూనే, మాతృభూమి కాని తెలుగు భాషకు అపారమైన సేవ చేశారన్నారు. 1817లో ఈస్ట్ ఇండియా కంపెనీలో చేరిన బ్రౌన్, 1820లో కడపలో డిప్యూటీ కలెక్టరుగా పనిచేస్తున్న సమయంలో తెలుగు నేర్చుకోవడంలో ఉన్న ఇబ్బందులను గుర్తించి. తెలుగు నేర్చుకోవడానికి



సరళమైన, శాస్త్రీయమైన పద్ధతి లేకపోవడం చూసి చలించిపోయారు. ఈ లోటును పూడ్చేందుకే ఆయన తన జీవితాన్ని తెలుగు పరిశోధనకు అంకితం చేశారు. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, వాటిని పరిష్కరించి, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ప్రచురించారు, తెలుగు భాషకు ఒక స్థిరమైన, శాస్త్రీయమైన నిఘంటువు, వ్యాకరణం ఏర్పడటానికి ఆయన మార్గదర్శకత్వం వహించారన్నారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన సేవలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు. అటువంటి వారి అడుగుజాడల్లో మనం అడుగులు వేసి ముందుకు సాగాలని అందుకు మనమందరం ఈరోజు నుండి తప్పక తెలుగులో సంతకం చేయాలన్నారు. ఈ జయంతి కార్యక్రమానికి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలని సిపిఎం డిమాండ్

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** రైస్ మిల్లర్లు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని, వారి దోపిడీని అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిల్లర్లు ప్రతి సంచిపై రెండు నుంచి మూడు కిలోల వరకూ అదనంగా కాటా వేస్తూ, క్వింటాల్‌కు ఐదు నుంచి ఎనిమిది కిలోల వరకూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. రైతులు దీనిపై ప్రశ్నిస్తే వారిని ఎగతాళి చేస్తూ, "మీ ధాన్యం మాకొద్దు" అంటూ అవమానిస్తున్నారని రైతులు వాపోయారని ఆయన వివరించారు. సెంటర్ నిర్వాహకులను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్లపై విజిలెన్స్ శాఖ తక్షణమే తనిఖీలు జరిపి, అవినీతికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సెంటర్‌కు సంబంధం లేకుండా తక్కువ ధరకు నేరుగా రైతుల నుండి కొనుగోలు చేస్తున్న మిల్లర్లపై పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గన్నీ సంచులు తిరిగి ఇవ్వకుండా కోట్ల రూపాయల లాభాలు ఆర్జిస్తున్న మిల్లర్లపై కలెక్టర్ స్పందించి రికవరీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. తార్పాలిన్లు, మంచినీరు, గన్ని సంచులు, రవాణా సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. తేమశాతంతో నిమిత్తం లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. గత రబీ సీజన్ సన్నధాన్యానికి సంబంధించిన బోనస్ నిధులు ఇంకా విడుదల కాలేదని విమర్శించారు. ఈ సీజన్‌లో సన్నవడ్లు అమ్ముకుంటున్న రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలతో ఇప్పటికే రైతులు నష్టపోయారని, ఇలాంటి పరిస్థితుల్లో వారికి ఇవ్వాల్సిన సాయం ఏదీ ఆలస్యం చేయకూడదని స్పష్టం చేశారు. అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్న



రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, సంపత్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

# వికటించిన మధ్యాహ్న భోజనం

౦ పట్టించుకోని ఉన్నతాధికారులు

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం కల్తీ కావడంతో సుమారు 20 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. తక్షణమే వారిని స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందజేశారు. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న టీఆర్ఎస్ విద్యార్థి విభాగం (టీఆర్ఎస్వి) నాయకులు దవాఖానకు వెళ్లి, బాధిత విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, వైద్యులతో మాట్లాడారు. విద్యార్థులకు, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి సహాయం అందజేశారు.నాయకులు మాట్లాడుతూ ౦ గత కొద్ది రోజులుగా పాఠశాలలో కుళ్లిన కూరగాయలు, ఉడకని అన్నం వడ్డిస్తున్నారని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ముందుగా ఎంఈఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ



నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇకనైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు.



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ఏడిద కొత్తపేటలో ప్రభుత్వ కాలేజీలు ప్రైవేటీకరించొద్దని వైఎస్ఆర్సిపి ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రభుత్వ కాలేజీలు ప్రైవేటీకరించడం వల్ల పేదలు మధ్యతరగతి ప్రజలు వైద్య విద్యకి వైద్యానికి దూరం అవుతారని వైఎస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు జడ్పిటిసి కుడుపూడి భవాని రాంబాబు పేర్కొన్నారు. ఈ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి ఎస్సీ సెల్ కార్యదర్శి పలివెల సుధాకర్ , రాష్ట్ర వైసిపి యువజన సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి అర్జున్ , వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు వల్లూరి రామకృష్ణ , విసుపరెడ్డి శివ, పరమట తరుణ్, పితాని నారాయణరావు, బూరీగ జానీ, పైడమల్ల రాజు, ఖండవల్లి చినరాజు, పల్లెటి వినోద్, ఉప్పల సుధాకర్, జుత్తుక గణేష్, గాలింకి ఏసేబు, తాతపూడి అబ్రహం, వీధి చంటి చంద్రమళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ గుళ్ల కూల్చివేతపై హిందూ ఐక్యవేదిక ఆగ్రహం

- అక్రమంగా మైసమ్మ గుళ్లను కూల్చివేయడంపై హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు ఆగ్రహం

- గోదావరిఖని వన్ టౌన్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు సమర్పించారు

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గంలో అర్ధరాత్రి అక్రమంగా మైసమ్మ గుళ్లను కూల్చివేయడం పై హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వారు గోదావరిఖని 1వ టౌన్ మరియు 2వ టౌన్ పోలీస్ స్టేషన్లలో అధికారిక ఫిర్యాదులు సమర్పించారు.



ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి, మాట్లాడుతూ, "ఆలయాలను కూల్చివేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పోలీసు శాఖ నుండి ఎటువంటి స్పందన రాలేదని ఆమె విమర్శించారు. అలాగే, కూల్చివేసిన ఆలయాలను వెంటనే పునర్నిర్మించాలని ఆమె కోరారు. అనంతరం హిందూ ఐక్యవేదిక ప్రతినిధులు స్టేషన్ వినతిపత్రం అందజేశారు

## జనం మెచ్చిన, జనం కోసం అనునిత్యం పోరాడిన అందెశ్రీకి జోహార్లు!

- (సి పీ ఐ ఎమ్ ఎల్)మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** జన కవి, ప్రజా వాగ్గేయ కారుడైన అందెశ్రీ యూరోజు హఠాన్మరణం చెందటం పట్ల సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ తీవ్రవిచారం వ్యక్తం చేస్తున్నది. అందెశ్రీ, అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నదిబీ ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సానుభూతి తెలియజేస్తున్నది.నిరక్షరాస్యుడిగా, పశువుల కాపరిగా, యిళ్ళు కట్టే మేస్త్రీగా జీవితాన్ని ప్రారంభించి, అనేక రకాలుగా శ్రమజేస్తూ, ఆ క్రమంలోనే సమాజంలోని అనేక అంశాల మీద అలవోకగా అశు కవిత్వాన్ని రచించిన అందెశ్రీ జన కవిగా తెలుగు సమాజంలో ప్రసిద్ధి చెందాడు. సమాజంలోని రుగ్మతలు, చెడుగులు, అన్యాయాలు, అక్రమాలు, అణచివేతలపై తిరుగుబాటు కవిత్వం వ్రాశాడు. సమాజంలో సగ భాగమైన మహిళలపై కొనసాగుతున్న వివక్ష, అన్యాయం, దుర్నీతిపై తన కలాన్ని ఎక్కుపెట్టాడు. "గంగ" అనేసినిమానే దీనికి సజీవ తార్కాణం.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై మహోద్యమం ముందుకొచ్చి నప్పుడు, " జయ జయ హే తెలంగాణ/ జననీ జయ కేతనం..." అంటూ గొప్ప గీతాన్ని రచించాడు. రాష్ట్ర సాధనలో యీ గీతం వజ్రాయుధంలా పని చేసింది. ఉద్యమకారులకు ఊపిరిగా నిలిచి, అద్భుతమైన పాత్రను పోషించింది. లక్షలాది విద్యార్థులు, యువతీ, యువకులకు కంఠోపాఠంగా నిలిచి, వారిని కార్యోన్ముఖులను చేసింది సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అమలు జరుగుతున్న సందర్భంగా," మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు/ మచ్చుకైనా లేదు చూడు మానవత్వము న్నవాడు "అంటూ వ్రాసిన గీతం నేటికీ లక్షలాది మెదళ్ళను కదిలిస్తూనే వున్నది. మనిషికి మానవత్వం ముఖ్యమని అనునిత్యం హెచ్చరిస్తూనే వున్నది. జన కవిగా, రచయితగా, ప్రజా వాగ్గేయకారుడిగా, ప్రపంచ యాత్రికుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా. అన్నింటికీ మించి, తెలంగాణ ఆత్మగా కొనసాగిన అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీవ్రమైన లోటు, పూడ్చలేనిది. అందెశ్రీ సృష్టించిన ప్రజాహిత సాహిత్యాన్నీ, సంస్కృతినీ నేటి తరం కవులు, కళాకారులు, గాయకులు ఆలోచనాపరులు అలవర్చుకోవలసిన అవసరం ఎంతగానే వున్నది. అందెశ్రీకి సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా నివాళులు అర్పిస్తున్నది.

# ఓటీటీలో రూ.100 కోట్ల సినిమా.. ఈ వారంలోనే డ్యూడ్ స్ట్రీమింగ్



దీపావళికి రిలీజైన అన్ని సినిమాలు ఓటీటీ డేట్ ఇచ్చేశాయి. కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' నవంబర్ 15న ఆహాలో రిలీజ్ అవుతున్నట్లు ప్రకటించారు. సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' మూవీ నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇక దీపావళి రేసులో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'డ్యూడ్' సినిమా ఓటీటీ డేట్ మాత్రం అనౌన్స్ చేయకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచారు. ఈ వారమే ఓటీటీలో ఈ సస్పెన్స్‌కు తెర దించుతూ ఎట్టకేలకు డ్యూడ్ ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించారు. నవంబర్ 14న నెట్‌ఫ్లిక్స్‌లో రానుందంటూ ఎక్స్ వేదికగా పోస్టర్ రిలీజ్ చేశారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో డ్యూడ్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. డ్యూడ్ విషయానికి వస్తే.. ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ప్రధాన పాత్రలు పోషించారు. శరత్‌కుమార్ కీలక పాత్రలో నటించగా కీర్తి శ్వరన్ దర్శకుడిగా పరిచయమయ్యాడు. మైత్రీమూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఈ సినిమా అక్టోబర్ 17న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కాగా ఈజీగా రూ.100 కోట్లు రాబట్టింది. డ్యూడ్ కథేంటంటే.. గగన్ (ప్రదీప్ రంగనాథన్).. ఆముద (నేహా శెట్టి)ని ప్రేమిస్తాడు. కానీ మరొకరిని పెళ్లి చేసుకుంటుంది. గగన్‌ను అతడి మేనమామ (శరత్ కుమార్) కూతురు కుందన (మమిత బైజు) ప్రేమిస్తుంది. కానీ, ఆమె పెళ్లి ప్రపోజల్‌ను గగన్ రిజెక్ట్ చేస్తాడు. కొంతకాలానికి ఆమెనే పెళ్లాడాలనుకున్న టైమ్‌కు కుందన పార్థు (హృదయ్)తో ప్రేమలో ఉంటుంది. అయినప్పటికీ గగన్-కుందనకే పెళ్లి జరుగుతుంది. వీళ్ల పెళ్లికి కారణమేంటి? తర్వాత కలిసున్నారా? లేదా? అనేది ఓటీటీలో చూసేయండి..



## రవితేజ కొత్త మూవీ సంక్రాంతికి రిలీజ్

గత కొన్నేళ్లుగా హీరో రవితేజ సినిమాలైతే చేస్తున్నాడు గానీ హిట్ అనేది లేకుండా పోయింది. వారం పదిరోజుల క్రితం 'మాస్ జాతర' అంటూ వచ్చాడు. యధావిధిగా ఇది కూడా ఫ్లాప్ అయింది. ఇప్పుడు మరో కొత్త మూవీని సిద్ధం చేశాడు. దీనికి 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ లాంటి సినిమాలతో ఆకట్టుకున్న కిశోర్ తిరుమల.. రవితేజ కొత్త చిత్రానికి దర్శకుడు. గ్లింప్స్ చూస్తుంటే కామెడీగా బాగానే ఉంది. రామసత్యనారాయణ (రవితేజ)ని అతడి జీవితంలోని ఇద్దరు ఆడోళ్లు రెండు ప్రశ్నలు అడుగుతారు. ఇంతకీ ఆ ప్రశ్నలేంటి? వాటికి ఎవరూ ఎందుకు సమాధానం చెప్పలేకపోయారనేదే స్టోరీలా అనిపిస్తుంది. 'నా జీవితంలోని ఇద్దరు ఆడవాళ్లు రెండు ప్రశ్నలు అడిగారు.. సమాధానం కోసం చాలా ప్రయత్నించారు. గూగుల్, చాట్ జీపీటీ, జెమినీ, ఏఐ.. ఇలా అన్నింటినీ అడిగారు. బహుశా వాటికి పెళ్లి కాకపోవడం వల్ల ఆన్సర్ చెప్పలేకపోయాయేమో' అని రవితేజ చెప్పిన డైలాగ్స్ ఫన్నీగా ఉన్నాయి. ఇందులో ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతి హీరోయిన్లు. భీమ్స్ సంగీతమందించాడు. వచ్చే సంక్రాంతికి మూవీని థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. గ్లింప్స్ చూస్తుంటే ఈసారి రవితేజ హిట్ కొడతాడేమో అనిపిస్తుంది.


## క్రిస్మస్‌కి థియేటర్లలోకి 'దండోరా'



కలర్ ఫోటో, బెదురులంక 2012 సినిమాలని నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. ఈ క్రమంలోనే విడుదల తేదీని ప్రకటించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబరు 25న మూవీ థియేటర్లలోకి వస్తుందని నిర్మాతలు ప్రకటించారు. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలు ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని 'దండోరా' సినిమా తీశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూ దీన్ని తెరకెక్కించారు. శివాజీతో పాటు నవదీప్, బిందు మాధవి తదితరులు నటించారు. బిందుమాధవి ఇందులో వేశ్య పాత్రలో కనిపించనుంది.

# సంజూ అవుట్! రాజస్తాన్ రాయల్స్ కొత్త కెప్టెన్‌గా అతడే!

స్పోర్ట్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంఛైజీ రాజస్తాన్ రాయల్స్‌తో టీమిండియా స్టార్ సంజూ శాంసన్ బంధం ముగిసినట్లు తెలుస్తోంది. పదకొండు సీజన్లుగా రాజస్తాన్ జట్టుతో కొనసాగిన ఈ కేరళ వికెట్ కీపర్ బ్యాటర్.. కెప్టెన్‌గానూ సేవలు అందించాడు. ఐపీఎల్‌లో మొట్టమొదటి విజేత అయిన రాజస్తాన్‌ను.. పద్నాలుగేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తన సారథ్యంలో రెండోసారి ఫైనల్ (2022)కు చేర్చాడు సంజూ. అయితే దురదృష్టవశాత్తూ గుజరాత్ టైటాన్స్‌తో ఫైనల్లో ఓడిపోవడంతో రాజస్తాన్‌తో పాటు కెప్టెన్‌గా కప్పు గెలవాలన్న సంజూ ఆశలకు గండిపడింది.

### యాజమాన్యంతో విభేదాలు

కాగా గత కొంతకాలంగా సంజూకు.. రాజస్తాన్ జట్టు యాజమాన్యంతో విభేదాలు తలెత్తినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్-2026 వేలానికి ముందే ట్రేడింగ్ ద్వారా జట్టు మారేందుకు సంజూ నిశ్చియించుకున్నాడనే ప్రచారం తాజాగా జోరందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ సంజూను రాజస్తాన్ నుంచి ట్రేడింగ్ (స్వాప్ డీల్) ద్వారా దక్కించుకోవడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. రవీంద్ర జడేజాను రాజస్తాన్‌కు ఇచ్చి.. అందుకు బదులుగా సంజూను సీఎస్‌కే దక్కించుకోనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే.. రాజస్తాన్ జట్టుకు కొత్త కెప్టెన్ ఎవరనే చర్చ మొదలైంది.

### రియాన్ పరాగ్ కాదు!

కాగా సంజూ గైర్హాజరీలో అస్సాం ఆటగాడు రియాన్ పరాగ్ జట్టును ముందుకు నడిపించాడు. ఐపీఎల్-2025లో సంజూ ఫిట్‌నెస్ సమస్యల వల్ల కెప్టెన్సీని దూరంగా ఉండగా.. పరాగ్ సారథిగా ఏమాత్రం ఆకట్టుకోలేకపోయాడు. ఈసారి రాజస్తాన్ మరీ దారుణంగా పద్నాలుగింట కేవలం నాలుగు మాత్రమే గెలిచి తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలో పరాగ్‌కు కెప్టెన్సీ ఇవ్వకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతుండగా... టీమిండియా నయా సంచలనం ధ్రువ్ జురెల్ పేరు తెర మీదకు వచ్చింది.


### కెప్టెన్సీ రేసులో ఇద్దరు

రూ. 20 లక్షల కనీస ధరతో రాజస్తాన్ క్యాంపులోకి వచ్చిన జురెల్ అనతికాలంలోనే.. జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ క్రమంలోనే అతడిని ఫ్రాంఛైజీ రూ. 14 కోట్ల భారీ మొత్తానికి గతేడాది రిటైన్ చేసుకుంది. గత కొంత కాలంగా అతడు సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. టీమిండియా లోనూ కీలక సభ్యుడిగా మారాడు. అంతేకాదు.. అనధికారిక టెస్టు సిరీస్‌లో భారత్- 'ఎ' జట్టు కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం కూడా జురెల్‌కు ఉంది. అదే విధంగా.. అండర్-19 స్థాయిలో 2020 వరల్డ్‌కప్‌లో భారత జట్టు వైస్ కెప్టెన్‌గానూ జురెల్ సేవలు అందించాడు. ఇక యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ జట్టుకు సారథి కూడా జురెలే! ఈ నేపథ్యంలో పరాగ్‌ను కాదని.. మేనేజ్‌మెంట్ జురెల్ వైపే మొగ్గుచూపుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే, మరికొందరు విశ్లేషకులు మాత్రం టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కే రాజస్తాన్ పగ్గాలు అప్పగిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కాగా 2020లో రాజస్తాన్ తరఫున అరంగేట్రం చేసిన జైస్వాల్.. ఇప్పటికి 66 మ్యాచ్‌లలో కలిపి 2166 పరుగులు సాధించాడు. ఈ లెఫ్టాండర్ ఖాతాలో రెండు సెంచరీలు కూడా ఉన్నాయి. అయితే, 23 ఏళ్ల జైసూకు ఏ స్థాయిలోనూ కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం మాత్రం లేదు. అయితే, అతడి అవకాశాలను మాత్రం కొట్టిపడేయలేము.

### రాయల్స్ కొత్త కెప్టెన్‌గా అతడే!

రాజస్తాన్ రాయల్స్ కొత్త హెడ్‌కోచ్ కుమార్ సంగక్కర.. జురెల్‌తో పాటు జైస్వాల్ కెప్టెన్సీ రేసులో ఉన్నాడని చెప్పినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం పేర్కొనడం గమనార్హం. అయితే, ఇంపాక్ట్ రూల్ ప్రకారం ఓపెనర్‌గా జైసూకు ప్రత్యామ్నాయం ఉంటుంది. కానీ వికెట్ కీపర్‌గా 24 ఏళ్ల జురెల్ కొనసాగుతాడు! కాబట్టి ప్లేయింగ్ ఎలెవన్‌లో తప్పకుండా ఉంటాడు. అందుకే అతడికే కెప్టెన్సీ చేపట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

## నా కలల టోర్నీ అదే.. అవకాశమిస్తే రఫ్ఫాడిస్తా..!



టీ20లు అంటేనే చిచ్చరపిడుగుల హవా. ఈ ఫార్మాట్‌లో దంచికొట్టే ఆటగాళ్లు చాలామందే ఉన్నా తానే టాప్ అని చాటుకుంటున్నాడు భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఐపీఎల్ నుంచి ఈ ఏడాది అంతర్జాతీయ మ్యాచ్లలోనూ అదరగొడుతున్న అభి పొట్టి క్రికెట్‌ను ఏలుతున్నాడు. ప్రత్యర్థి ఎవరైనా సరే దంచుడే పరమావధిగా ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ నంబర్ 1 ర్యాంక్‌లో తిష్ట వేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన అభిషేక్ తన కలల టోర్నీ కోసం ఎదురుచూస్తున్నాని అంటున్నాడు. ఇంతకు అతడి డ్రీమ్ టోర్నీ ఏంటో తెలుసా..? పొట్టి క్రికెట్‌లో భీకర ఫామ్‌తో బౌలర్లకు దడ పుట్టిస్తున్న అభిషేక్ శర్మ ఓపెనర్‌గా స్థిరపడిపోయాడు. మెరుపు బ్యాటింగ్‌తో శుభారంభాలు ఇస్తూ టీమిండియాకు ప్రధాన అస్త్రంగా మారిన అతడు వరల్డ్ కప్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ కోసం తాను సిద్దమవుతున్నట్టు చెప్పాడీ సూపర్ స్ట్రయికర్. 'వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ నా కెరీర్లోనే అతిపెద్ద టోర్నీ కానుంది. చెప్పాలంటే అది నా కలల టోర్నమెంట్. నేను వరల్డ్ కప్ కోసం సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ నాకు ఈ మెగా ఈవెంట్‌లో ఆడే అవకాశం వస్తే రఫ్ఫాడిస్తా' అని తన మనసులోని మాట చెప్పేశాడీ డాషింగ్ ఓపెనర్. ఆసియా కప్‌లో 314 రన్స్‌తో చెలరేగిన అభిషేక్.. ఆసీస్ గడ్డపై విధ్వంసక ఆటతో రెచ్చిపోయాడు. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరాడు. టీ20ల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయికి చేరిన భారత క్రికెటర్‌గా అవతరించాడీ లెఫ్ట్ హ్యాండర్. కంగారూలతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో 163 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడీ డేరింగ్ బ్యాటర్. 200ల స్ట్రయిక్ రేటుతో ఆడుతున్న అభి.. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే వరల్డ్ కప్ ఆడడం పక్కా అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుతం 925 రేటింగ్ పాయింట్స్‌తో అభిషేక్ టీ20ల్లో నంబర్ 1 ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

### భారత్‌లో 5, లంకలో 2

వచ్చే ఏడాది పురుషుల టీ20 ప్రపంప కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న విషయం తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ బెర్తులు ఖరారు కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేస్తోంది ఐసీసీ. మొదటగా వేదికల్ని ఖరారు చేయాలి కాబట్టి.. ఆతిథ్య దేశాలైన భారత్‌లో ఐదు, లంకలోని రెండు నగరాలను ఎంపిక చేసింది ఐసీసీ. అహ్మదాబాద్, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, ముంబై.. శ్రీలంకలో కొలంబో, క్యాండీ సిటీల్లో ప్రపంచ కప్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అహ్మదాబాద్‌లోనే మార్చి 8న ఫైనల్ జరుగనుంది.

## ఎవరిపైనా కుట్ర చేయడం లేదు.. డ్రెస్సింగ్ రూమ్‌లో అంతా ఓకే..!



టీ20ల్లో భారత జట్టు బెంచ్ బలం గట్టిగానే ఉన్నా ఆస్ట్రేలియా పర్యటనలో వారిని ఉపయోగించుకోలేదనేది వాస్తవం. వరుసగా విఫలమవుతున్నా సరే వైస్‌కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు, పేసర్ హర్షిత్ రానాకు ఎక్కువ అవకాశాలివ్వడం తీవ్ర దుమారం రేపింది. కోచ్ గౌతం గంభీర్ ఉద్దేశపూర్వకంగానే కొందరికి వంత పాడుతున్నారని, మ్యాచ్ విన్నర్లపై కుట్ర పన్నుతున్నారనే వార్తలు వైరలయ్యాయి. తనను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న ఈ విమర్శలపై కోచ్ గౌతీ స్పందించాడు. ఆస్ట్రేలియా పర్యటన ముగియడంతో నోరు విప్పిన అతడు.. తాను ఎవరిపైనా కుట్ర పన్నడం లేదని పేర్కొన్నాడు. రాహుల్ ద్రవిడ్ వారసుడిగా భారత కోచ్ పదవికి ఎంపికైన గౌతం గంభీర్ మొదటి నుంచి తన నిర్ణయాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటలో తుది జట్టు ఎంపికలో కొందరిపై వివక్ష చూపాడని పలువురు అతడిని దుయ్యబట్టారు. అయితే.. తానేమీ ఉద్దేశపూర్వకంగా కొందరు ఆటగాళ్లను బెంచ్ మీద కూర్చోబెట్టడం లేదని చెబుతున్నాడు గంభీర్. 'స్క్వాడ్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడం శుభపరిణామం. వాళ్లలో 11 మందినే ఎంపిక చేయడం చాలా కష్టమైన పని. టీమిండియా కోచ్‌గా నేను ఇప్పుడు ఇదే సంకట పరిస్థితి ఎదుర్కొంటున్నా. నాణ్యమైన ఆటగాళ్లతో మా బెంచ్ బలం కూడా ద్రుఢంగానే ఉంది. ప్రతిఒక్కరు తుది జట్టులో ఆడేందుకు అర్హులే. అయితే.. మ్యాచ్ కోసం పదకొండు మందినే తీసుకోవాల్సి ఉంటుంది. బెస్ట్ కాంబినేషన్ ఆటగాళ్లను ఎంచుకోవడం, ఆరోజుకు మ్యాచ్‌ను విజయంతో ముగించడం ఇదే మాకు ముఖ్యం.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.